## మహారాష్ట్రలో కొత్త సింద్రోమ్ తో ఒకరి మృతి..!
## లక్షణాలపై వైద్యులు ఏంచెబుతున్నారంటే..?

**న్యూఢిల్లీ,:** మహారాష్ట్రలో గిలియన్ బారే సింద్రోమ్ (జీబీఎస్) బాధితుడు ఒకరు చనిపోయారు. మృతికి గల కారణంపై ఇంకా స్పష్టత రానప్పటికీ వైద్యులు మాత్రం జీబీఎస్ కారణంగానే మరణించి ఉంటారని వైద్యులు భావిస్తున్నారు. రాష్ట్రంలో జీబీఎస్ బాధితుల సంఖ్య 101కి చేరింది. వీరిలో 16 మందికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్న ఈ జీబీఎస్ కు సంబంధించి వైద్యులు పలు కీలక విషయాలను వెల్లడించారు. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న వారికి జీబీఎస్ ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సాధారణంగా శరీరంలోకి ప్రవేశించిన ఇన్ఫెక్షన్ కారక క్రిములతో రోగనిరోధక వ్యవస్థ పోరాడుతుంది. అయితే, జీబీఎస్ లో మాత్రం హానికారక క్రిములకు బదులు నరాలపై దాడి చేస్తుందని, ఇది చాలా అరుదుగా జరుగుతుందని వివరించారు. జీబీఎస్ బారిన పడినవారిలో తిమ్మిర్లు, కండరాలు బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల డయేరియా వస్తుందనే విషయం తెలిసిందే. దీనికి కారణం కలుషిత ఆహారం ద్వారా శరీరంలోకి చేరే కాంపిలో బ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా అని నిపుణులు చెబుతున్నారు. తాజా జీబీఎస్ కేసులకు కూడా ఇదే బ్యాక్టీరియా కారణమని వైద్యనిపుణులు అనుమానిస్తున్నారు. ఈ ఇన్ఫెక్షన్ విషయంలో శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ చేసే పొరపాటే జీబీఎస్ కు దారితీస్తుందని, ప్రతీ వెయ్యి మందిలో కేవలం ఒకరికి మాత్రమే ఈ పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. ఈ సింద్రోమ్ బాధితులలో డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు తదితర లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు.

అంటువ్యాధి కాదు..

జీబీఎస్ అంటువ్యాధి కాదని, ఒకరి నుంచి మరొకరికి సోకదని వైద్యులు స్పష్టం చేశారు. జీబీఎస్ బాధితులకు సరైన చికిత్స అందిస్తే కోలుకుంటారని ధైర్యం చెప్పారు. సుమారు 80 శాతం మంది బాధితులు చికిత్స తర్వాత ఆరు నెలల్లో పూర్తిగా కోలుకుంటారరు. కొందని తెలిపారిలో మాత్రం ఏడాది వరకూ ప్రభావం కనిపిస్తుందని చెప్పారు. అయితే, చికిత్స చాలా ఖరీదైందని అధికారులు తెలిపారు. చికిత్సలో భాగంగా రోగికి ఇచ్చే ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర ఒక్కొక్కటి వేలల్లో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో జీబీఎస్ బాధితులకు ఉచిత వైద్యం అందిస్తామని మహారాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

## నాదీ భారతీయ డీఎన్ఏనే...
## ఇండోనేషియా అధ్యక్షుడు ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు భారత్‌తో చాలా దగ్గరి సంబంధాలు ఉన్నాయన్నారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో తన మూలాలు భారత్‌లో ఉన్నట్లు వెల్లడయిందన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతో, ఉప రాష్ట్రపతి జగదీశ్ ధన్కర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంలో ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతో తన ప్రసంగంతో నవ్వులు పూయించారు. కొన్ని రోజుల క్రితం తాను జన్యు విశ్లేషణ (డీఎన్ఏ) పరీక్షలు చేయించుకోగా, అందులో తనది భారతీయ డీఎన్ఏగా తేలిందని సుబియాంతో పేర్కొన్నారు. భారతీయ సంగీతం వింటే తాను హుషారుగా నృత్యం చేస్తానని చాలా మందికి తెలుసునన్నారు. ఇది తన భారతీయ మూలాల్లో భాగమై ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. సుబియాంతో మాటలతో ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ సహా సభికులు పెద్దగా నవ్వేశారు. భారత్, ఇండోనేషియాకు పురాతన పరంగా సుదీర్ఘ చరిత్ర ఉందన్న ఆయన రెండు దేశాలకు నాగరిక సంబంధాలు ఉన్నాయన్నారు. రెండు దేశాల భాషలు సంస్కృతం నుంచే వచ్చాయన్న విషయాన్ని గుర్తు చేశారు. తమ దేశంలో ఎంతో మంది పేర్లు సంస్కృతంలోనివేనని చెప్పారు. రోజువారీ జీవితాల్లో పురాతన భారతీయ నాగరికత ప్రభావం బలంగా కనబడుతోందన్నారు. మన జన్యువుల్లో ఇదొక భాగం కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే క్రమంలో ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు.

## 'బండి సంజయ్..
## బీజేపీ భావజాలం ఉంటేనే అవార్డ్ ఇస్తారా?'



హైదరాబాద్: తెలంగాణలో మరో?సారి రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటరిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. అలాగే, నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? అని ప్రశ్నలు సంధించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..'బండి సంజయ్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటి?. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తిని పద్మా అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా. నక్సలైట్ భావజాలం అయితే అవార్డులు ఇవ్వరా?. మావోయిస్టులకు ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్‌లు ఇవ్వొచ్చు కానీ, పద్మా అవార్డులకు పనికి రారా?. లెఫ్ట్ భావజాలం ఉన్న ఈటల రాజేందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికోసం ప్రయత్నం చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అంటే ఈటల కూడా బీజేపీ అధ్యక్ష పదవికి అనర్హుడా?. ఈ విషయం బండి సంజయ్ చెప్పాలి. బండి సంజయ్ వ్యాఖ్యలు గద్దర్‌ను అవమానిస్తున్నట్లు ఉన్నాయి. గతంలో ప్రగతి భవన్ ముందు గద్దర్‌ను నిలబెట్టి కేసీఆర్ అవమానిస్తే.. ఇప్పుడు పద్మా అవార్డుల విషయంలో బండి సంజయ్ అవమానిస్తున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఇదే సమయంలో బండి సంజయ్‌కు ఎంపీ చామల కిరణ్ కూడా కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఎంపీ కిరణ్ మీడియాతో మాట్లాడుతూ..'గద్దర్ భావజాలానికి సంబంధించి బండి సంజయ్ మాట్లాడటం హాస్యాస్పదం. బీజేపీ భావజాలం ఉన్నవారికి మాత్రమే అవార్డ్ ఇస్తారా?. గద్దర్ అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన వ్యక్తి. బీజేపీ పాట పాడిన వారు.. బీజేపీ గొంతు పలికిన వారికి ఇకపై అన్నీ అన్నట్టు బండి సంజయ్ మాటలు ఉన్నాయి. గద్దర్‌పై బండి సంజయ్ మాట్లాడిన మాటలను విత్ డ్రా చేసుకోవాలి అని కామెంట్స్ చేశారు. మరోవైపు.. బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా గాంధీ భవన్ దగ్గర ఆయన దిష్టి బొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశాయి. ఈ సందర్భంగా గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు పలువురు కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ క్రమంలో గద్దర్ అభిమానులకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మాట తప్పడం.. మడిమ తిప్పడం..
## ఇదేనా కాంగ్రెస్ మార్కు పాలన: హరీశ్ రావు



మొదటి పేజి తరువాయి

అధికారంలోకి రాగానే 2023, డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత దానికి 2024, ఆగస్టు 15కు వాయిదావేశారు. తీరా ఆ తేదీ వచ్చేనాటికి దసరా వరకు మాఫీ చేస్తామని మాటమార్చారని విమర్శించారు. నేటికీ 20 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ అందలేదని చెప్పారు. ఇప్పుడు తీసుకుంటే రైతుబంధు రూ.10 వేలు, అదే డిసెంబర్ 9 తర్వాత అయితే రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఊదరగొట్టారని విమర్శించారు. వానాకాలం రైతు భరోసా ఎగరవేశారని చెప్పారు. యాసంగి భరోసా సంక్రాంతికి ఇస్తామని చెప్పారని, దానిని జనవరి 26కు అంటూ మాట మార్చారని తెలిపారు. ఇప్పుడు మార్చి 31 వరకు అంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చి రైతన్నకు దన్నుగా నిలిస్తే, దాన్ని ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి రైతులకు భరోసా లేకుండా చేసిండని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసరా రూ.4 వేలు, తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500, విద్యా భరోసా కార్డు, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవన్నీ ఇందిరమ్మ రాజ్యంలో ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు
## మార్గదర్శకాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం




**అమరావతి,:** 'అందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేడు ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వనున్నారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు. పదేళ్ల కాల పరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్టు వివరించారు. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలకు రూపకల్పన చేశారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే ఉచిత ఇంటిస్థలం కేటాయిస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఇంకెక్కడా ఇంటిస్థలం, సొంత ఇల్లు ఉండకూడదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లో లబ్ధిదారులుగా ఉండరాదని తెలిపారు. రెవెన్యూ మంత్రి చైర్మన్‌గా ఏర్పాటైన కమిటీ ఈ అందరికీ ఇళ్లు పథకాన్ని పర్యవేక్షిస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పురపాలక, హౌసింగ్ శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు ఈ కమిటీలో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు.వివిధ శాఖల మధ్య సమన్వయానికి అధికారుల కమిటీని కూడా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ముందు భారత్‌కు షాక్..




**న్యూఢిల్లీ,:** పాకిస్థాన్, దుబాయి వేదికలలో వచ్చే నెలలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. అయితే, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఐసీసీ ట్రోఫీని కైవసం చేసుకోవాలనుకుంటున్న భారత్ ఆశలపై నీళ్లుచల్లే వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ టోర్నీకి టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 100శాతం ఫిట్‌గా ఉండటం అనేది ఒక కల అని, ఏదైనా అద్భుతం జరిగితే తప్ప అది సాధ్యపడదని తాజాగా 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనం పేర్కొంది. ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగిన ఆఖరి టెస్టు నుంచి బుమ్రా వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పేసర్ న్యూజిలాండ్‌లోని డాక్టర్ రోవాన్ స్కౌటెన్‌తో టచ్‌లో ఉన్నట్లు కథనం తెలిపింది. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు చికిత్స కోసం కివీస్‌కి వెళ్లాల్సి ఉందని పేర్కొంది. దాంతో టోర్నమెంట్ సమయానికి ఒకవేళ బుమ్రా 100 శాతం ఫిట్‌నెస్ సాధించని పక్షంలో బీసీసీఐ అతనికి 'బ్యాకప్'ను సిద్ధం చేస్తోందని తెలిపింది. ఇందులో భాగంగా బుమ్రాకు 'బ్యాకప్'గా హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్‌లను సిద్ధం చేయాలని సెలక్టర్లు చూస్తున్నారట. "బీసీసీఐ వైద్య బృందం న్యూజిలాండ్‌లోని స్కౌటెన్‌తో టచ్‌లో ఉంది. బుమ్రా కోసం న్యూజిలాండ్‌కు వెళ్లాలని బోర్డు కూడా ప్లాన్ చేసింది. కానీ అది ఇంకా జరగలేదు. ఇచ్చిన టైమ్‌లైన్‌లో బుమ్రా 100 శాతం ఫిట్‌గా మారితే అది అద్భుతం అని సెలక్టర్లకు తెలుసు" అని బీసీసీఐ వర్గాలు 'టైమ్స్ ఆఫ్ ఇండియా'కి తెలిపాయి. కాగా, 2022 టీ20 ప్రపంచ కప్ సమయంలో గాయం కావడంతో బుమ్రాకు డాక్టర్ స్కౌటెన్ శస్త్రచికిత్స చేశారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కూడా బుమ్రా గాయం తాలూకు రిపోర్టులు న్యూజిలాండ్‌లో ఉండే ఆయనకు పంపించడం జరుగుతుంది. స్కౌటెన్ ఫీడ్‌బ్యాక్‌పై ఆధారపడి బుమ్రా చికిత్స కోసం న్యూజిలాండ్‌కు వెళ్లాలా? వద్దా? అనేది నిర్ణయించడం జరుగుతుందని కథనం పేర్కొంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో టీమిండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. దీనికోసం ఇప్పటికే జట్టును ప్రకటించింది. ఈ వన్డే జట్టులో హర్షిత్ రాణా కూడా ఉన్నాడు. ఒకవేళ బుమ్రా త్వరగా కోలుకోకపోతే ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో కూడా రాణా ఎంపిక లాంఛనమే అవుతుంది.

## ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి.. మనకు అజీర్తి అయిందట : కేటీఆర్

మొదటి పేజి తరువాయి



పురిటినొప్పులు పడుతూ ఒక బిడ్డకు ఎలా జన్మనిస్తదో.. అలానే టీఆర్ఎస్ కూడా కేసులు ఎదుర్కొని, దెబ్బలు తిని, ఎదురుదెబ్బలు తిని, అవమానాలకు గురై 14 ఏండ్లు పాటు తెలంగాణ ప్రజలను ఐక్యం చేసి.. చావు నోట్లో తలపెట్టి.. తల్లి పాత్ర పోషించి, పురిటినొప్పులు పడి తెలంగాణ అనే బిడ్డకు జన్మనిచ్చిన పాత్ర టీఆర్ఎస్‌ది. తెలంగాణ ఉద్యమంలో నీ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏంది.. ఉంటే గింటే ఆ మంత్రసాని పాత్ర పోషించింది అని కేటీఆర్ తెలిపారు. నీవు పెట్టబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషపడుతాం. రూ. లక్షా 78 వేల కోట్లు అని బిల్డప్ ఇచ్చుడు కాదు.. 2024లో ఇట్లనే చెప్పారు.. రూ. 42 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కానీ ఇవాళ ప్రజలు మీ మీద అనుమాన పడుతున్నారు. నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉంటదో.. కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో కూడా వాస్తవం అంతే ఉంటది అని. 42 వేల కోట్ల పెట్టబడులు అని చెప్పినా.. ఇప్పటికీ ఒక్కటి కూడా రాలేదు.. కాబట్టి నిన్ను ఎవరు నమ్ముతలేరు. ప్రభుత్వ, ప్రజల పైసలతో హోర్డింగ్స్ పెడుతున్నవ్.. మా బొమ్మలు ఎందుకు.. చేతనైతే నీ బొమ్మ పెట్టుకో. రేవంత్ రెడ్డి చేతనైతే ఎప్పుడు పెట్టుబడులు వస్తాయో చెప్పు.. మా పిల్లలకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయో చెప్పు. మా కంటే ఎక్కువ చేసి చూపెడితే మీకు సన్మానం కూడా చేస్తాను అని కేటీఆర్ పేర్కొన్నారు. నిన్న కొడంగల్‌లో ఒకటే స్పీచ్‌లో రెండు మాటలు మాట్లాడిండు.. తెల్లారే వరకు అందరికి రైతు భరోసా పైసలు పడుతవి అని చెప్పిండు.. 15 నిమిషాల్లో మాట మార్చిండు.. రేవంత్ రెడ్డిని చూస్తే డౌటస్తుంది.. అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా ఉన్నాడు. అందరికీ తెల్లారే వరకు డబ్బులు పడుతవి అని అన్నాడు.. పది నిమిషాల్లోనే మాట మార్చి 31 వరకు అన్నాడు. ఏడాది మళ్లీ చెప్పలేదు. కాబట్టి వీరి మాటలకు గ్యారెంటీ లేదు. మార్చి 31 డెడ్‌లైన్ ఎందుకు పెట్టిండో తెలుసా.. ఓట్ల కోసం. 12786 గ్రామపంచాయతీలు ఉంటే 612 గ్రామాల్లోనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తడంట అని కేటీఆర్ పేర్కొన్నారు.

సినిమాలోని కోట శ్రీనివాస్ రావు క్యారెక్టర్ మాదిరి.. రేవంత్ రెడ్డి పాలన : కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆహా నా పెళ్లంట సినిమాలోని కోట శ్రీనివాస్ రావు క్యారెక్టర్ మాదిరి సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. మనం డిజిటల్ యుగంలో ఉన్నాం.. ఇవాళ ఒక నిజం కడప దాటే లోపే అబద్ధం ఊరంతా తిరిగిచ్చే పరిస్థితి. ఆహా నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాస్ రావు క్యారెక్టర్ పిసినారిగా ఉంటుంది. చికెన్ పెడుతా అని ఇంటికి కొందరిని పిలుస్తాడు. ఇక ప్లేట్‌లో అన్నం, చట్నీ వేసి.. ముందట కోడిని వేలాడదీస్తాడు.. ఇదే చికెన్ అని ఊరిస్తాడు. ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు అలాగే ఉంది. ఆరునూరైనా సరే.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం, చేసి చూపెడుతా అని గంభీరమైన డైలాగులు కొట్టారు. ఇది చేస్తాం.. అది చేస్తాం.. పొడిచెస్తాం అని 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. ఇవాళ 14వ నెల నడుస్తుంది. ఇప్పుడు కూడా సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతున్నారు. అబద్ధాలు చెబితే కూడా అతికేలా ఉండాలి. కానీ ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం మాటలు వింటే నవ్వాలో ఏడ్వాలో తెలుస్తలేదు. రేషన్ కార్డులు జారీ చేయడం చారిత్రాత్మక కార్యక్రమం అని సీఎం మాట్లాడుతున్నారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ఇవ్వలేదని చెబుతుండు. 2021 జులైలో రేషన్ కార్డులు ఇస్తూ తన సొంత నియోజకవర్గం మధిరలో భట్టి విక్రమార్క ఫొటోలు దిగారు. మన ప్రభుత్వంలో 6 లక్షల 50 వేలు రేషన్ కార్డులు ఇచ్చాం. మీ సేవల దరఖాస్తు పెట్టుకుంటే ఇచ్చాం. కానీ రేవంత్ లాగా ప్రభుత్వ పైసలతో ఆర్భాటాలు చేసి సన్నాయి నొక్కులు నొక్కలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెసోళ్లు గోబెల్స్ వారసులు. ఒకటి కాదు రెండు కాదు.. 420 హామీలు ఇచ్చారు. ఎస్సీ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్ ఇచ్చారు. విద్యార్థి డిక్లరేషన్ కూడా ఇచ్చారు. ఢిల్లీ నుంచి టూరిస్టులను తీసుకొచ్చి డిక్లరేషన్ల పేరిట ఊదరగొట్టారు. ఇవి నమ్ముతలేరని చెప్పి బాండ్ పేపర్లను పట్టుకుని అఫిడవిట్లు తయారు చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఒట్లు పెట్టి డ్రామాలు ఆడారు. గ్యారెంటీ కార్డులు పంచారు. జోసెఫ్ గోబెల్స్ వారసుల మాదిరిగా విస్తృతంగా అబద్ధాలు ప్రచారం చేశారని కేటీఆర్ మండిపడ్డారు.

## గతంలో దావోస్ లో ఓ ఇండస్ట్రియలిస్టు కలిసేందుకు ప్రయత్నిస్తే జగన్ నో చెప్పారట

మొదటి పేజి తరువాయి



గతంలో దావోస్ లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రామికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారట. టీడీపీ హయాంలో పెట్టుబడులు పెట్టడమే కారణమని సదరు వ్యక్తి చెప్పారు. అది ప్రపంచంలోనే పేరుపొందిన కంపెనీ. కనీసం వారి సమస్యలు పరిష్కరించేందుకు కూడా జగన్ రెడ్డి కానీ, పరిశ్రమల మంత్రి కానీ వారిని కలవలేదు. నేను మంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సారి ఐటీ కంపెనీలతో సమావేశం పెట్టాను. ప్రజలు కూడా ఆలోచించాలి. గుజరాత్ లో ఐదుసార్లు ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల, మహారాష్ట్రలో కూడా అదే ప్రభుత్వం రావడం వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. అయితే, జగన్ రెడ్డి మళ్లీ రాడని గ్యారంటీ అడుగుతున్నారు. అమర్ రాజా బ్యాటరీని ఎంతగా ఇబ్బంది పెట్టారో మనం చూశాం. ఏపీలోనే హయ్యస్ట్ టాక్స్ పేయర్ అమర్ రాజా. జగన్ రెడ్డి, అమర్ నాథ్ వేధించారు. అమర్ రాజా బ్యాటరీ వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదు. వారు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అలాంటి వారిని ఇబ్బందిపెట్టారు. ఇంకెవరొస్తారు?... అంటూ లోకేశ్ విమర్శించారు. అమర్ నాథ్ మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలని నారా లోకేశ్ నిలదీశారు. కూటమి ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిందని... 4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయని లోకేశ్ స్పష్టం చేశారు. "చంద్రబాబు గారు 1997 నుంచి దావోస్ కు వెళుతున్నారు. దావోస్ లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఆ తర్వాత ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెలర్ మిట్టల్ తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంవోయూ ఎందుకు... డైరెక్ట్ గా వర్క్ లోకి వెళదామని వారు చెప్పారు. దీనికి కూడా మమ్మల్ని తప్పుబడతారా? వారికి అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తాం. ఇవన్నీ వైసీపీ హయాంలోనే వస్తే ఎందుకు శంకుస్థాపనలు చేయలేదు? వైఎస్ వల్లే కియా మోటార్స్ వచ్చిందని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేశారు. టీసీఎస్ క్రెడిట్ తీసుకునేందుకు కూడా ప్రయత్నించారు. నేను వెళ్లి మాట్లాడి టీసీఎస్ కంపెనీని తీసుకువచ్చా" అని నారా లోకేశ్ ఉద్ఘాటించారు.

రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు: నారా లోకేశ్ సెటైర్

విశాఖలో కోర్టుకు హాజరైన అనంతరం మంత్రి నారా లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు. దావోస్ లో తాము ఎంతో శ్రమించామని, కానీ వైసీపీ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్కే రోజాకు దావోస్‌కు, జ్యూరిచ్‌కు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. జ్యూరిచ్ లో తెలుగువారితో సమావేశమయినప్పుడు ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెడ్ బుక్ గురించి మాట్లాడాను... రెడ్ బుక్ గురించి దావోస్ లో మాట్లాడలేదు.... ఆ విషయం వైసీపీ నేతలు గ్రహించాలి... అయినా రెడ్ బుక్ గురించి ఎందుకు వారికంత భయం? అని లోకేశ్ ప్రశ్నించారు. "ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్‌ను వారి పెవిలియన్‌కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు గుడ్ న్యూస్ వస్తుంది" అని వివరించారు.

ఈసారి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండకూడదనుకుంటున్నా

నన్ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే చూడండి. చంద్రబాబు గారు ఏ బాధ్యతలు ఇచ్చినా అహర్నిశలు కష్టపడి పనిచేస్తా. పార్టీని బలోపేతం చేస్తా. పార్టీకి చెడ్డపేరు మాత్రం తీసుకురాను. పాదయాత్ర చేశాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా. ఒక వ్యక్తి మూడుసార్లు కంటే ఒక పదవిలో ఉండకూడదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. నేను కూడా ఈసారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండకూడదని భావిస్తున్నా. గ్రామపార్టీ నుంచి పొలిట్ బ్యూరో వరకు పార్టీలో చైతన్యం రావాల్సి ఉంది. దీనిపై పార్టీ పెద్దలు నిర్ణయిస్తారు... అని లోకేశ్ స్పష్టం చేశారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం

మొదటి పేజి తరువాయి

విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించే అవకాశం

అయితే, కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించింది. ఇదే సమయంలో విపక్ష సభ్యులు సూచించిన మార్పులకు మాత్రం ఆమోదం లభించకపోవడం గమనార్హం. వారి సూచనలు తిరస్కరణకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో బిల్లు విషయమై ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జేపీసీ సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ జగదాంబికా పాల్ మీడియాతో మాట్లాడుతూ.. బిల్లు ఆమోదంలో భాగంగా 44 సవరణలు చర్చించబడ్డాయి. ఆరు నెలల కాలంలో వివరణాత్మక చర్చల తర్వాత, మేము అందరు సభ్యుల నుండి సవరణలను కోరాము. ఇది మా చివరి సమావేశం.. కాబట్టి, మెజారిటీ ఆధారంగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. ప్రతిపక్షం కూడా సవరణలను సూచించింది. మేము ఆ సవరణలలో ప్రతిదాన్ని ప్రతిపాదించాము. వాటిపై ఓటింగ్ జరుగుతుంది. కానీ వారి (సూచించిన సవరణలు) మద్దతుగా 10 ఓట్లు.. వ్యతిరేకంగా 16 ఓట్లు వచ్చాయి' అని తెలిపారు.

## ఏపీలో మరో ఎన్నికలు ఈసీ నోటిఫికేషన్ విడుదల..!

స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పదవుల భర్తీ కోసం ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ఈసీ ఈ నోటిఫికేషన్ ఇచ్చింది. త్వరలో ఈ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు అందాయి. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలు,కార్పొరేషన్ లలో ఖాళీగా ఉన్న చైర్ పర్సన్ ,వైస్ ఛైర్ పర్సన్, డిప్యూటీ మేయర్ ల ఎంపిక కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 30లోగా ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. వచ్చే నెల మూడో తేదీన పరోక్ష పద్ధతిలో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్ లకు డిప్యూటీ మేయర్లు, నందిగామ, హిందూపురం, పాలకొండ మున్సిపాలిటీల్లో చైర్ పర్సన్ ల పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహిస్తారు. అలాగే బుచ్చిరెడ్డిపాలెం,నూజివీడు,తుని, పిడుగురాళ్ల మున్సిపాలిటీలకు వైస్ చైర్ పర్సన్ ల కోసం ఎన్నికలు జరగబోతున్నాయి.ఆయా మున్సిపాలిటీల్లో వివిధ కారణాలతో ఖాళీ అయిన పదవుల భర్తీ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో ఆయా చోట్ల ఎన్నికల నిర్వహణకు వీలుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించేందుకు కలెక్టర్లు ఆదేశాలు జారీ చేస్తున్నారు. రాష్ట్రంలో రెగ్యులర్ మున్సిపల్ ఎన్నికలకు మాత్రం ఇంకా గడువు మిగిలి ఉంది. అప్పటి వరకూ ఈ ఎన్నికల్లో ఎన్నికైన వారు ఆయా పదవుల్లో కొనసాగుతారు.

## జగన్ కు సుప్రీంకోర్టులో ఊరట



**అమరావతి,:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలని, ఆయనపై ఉన్న అక్రమాస్తుల కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గతంలో వేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే.. ఈ కేసుకు కూడా వర్తిస్తుందని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రాతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. జగన్మోహన్ రెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలంటూ రఘురామ కృష్ణంరాజు ఇటీవల సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. దానిపై సోమవారం నాడు జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. మాజీ సీఎంపై నమోదైన కేసుల విచారణ జరగకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. బెయిల్ మంజూరైన తర్వాత జగన్ విచారణకు రావడం లేదని.. కేసుల విచారణ జరగకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ఈ కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. కానీ వాదనలు విన్న సర్వోన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే.. ఈ కేసుకు కూడా వర్తిస్తుందని తేల్చి చెప్పింది. ట్రయల్ కోర్టు, రోజువారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షించాలని సుప్రీంకోర్టు తెలిపింది. అందువల్ల ఈ కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ కేసుల విచారణను వేగవంతం చేయాలని ఆదేశించింది. అలాగే జగన్ బెయిల్ రద్దు కారణాలు ఏవీ లేవని అభిప్రాయపడింది. రఘురామకృష్ణం రాజు దాఖలు చేసిన పిటిషన్‌పై అసహనం వ్యక్తం చేసింది. ఈ వివాదాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరఫు న్యాయవాది కోరగా.. సుప్రీంకోర్టు అంగీకరించింది.

## భద్రాచలంలో భద్రాది సీతారాములను దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి సోమవారం భద్రాచలంలోని ఆ భద్రాది సీతారాములను దర్శించుకున్నారు. పుణ్య దంపతులైన ఆ సీతారాముల దర్శనంతో కుటుంబంలో ఇంటిల్లపాది సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలుగోందుతారని,అందరి బంధువు భద్రాచల రామయ్య, ఆదుకునే ప్రభువు, అయోధ్య రామయ్య, అందరికీ చేయూతనిచ్చే సీతారామయ్య, కోర్కెలు తీర్చే కోదండరామయ్య అని భక్తులు అపారమైన నమ్మకంతో భద్రాచలంలోని సీతారాముల వారిని దర్శించుకుంటారని, దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. యడవల్లి వెంకటరెడ్డి, జాజం హరికృష్ణ సీతారాములను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## స్వామీజీని అరెస్ట్ చేసిన చాట్రాయి పోలీసులు



నూజివీడు ప్రతినిధి జనవరి 27, (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా నూజివీడు సర్కిల్ పరిధిలోని ఆరుగోలనుపేట, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో మీ కుటుంబం బాగుండాలంటే పూజలు చేయాలి అని నమ్మించిన దొంగ స్వామీజీ..రెండు కుటుంబాల వద్ద 61 వేల రూపాయలు డబ్బుతో పరారైన దొంగ స్వామీజీ..ఇత్తడి రేకు బిళ్ళలకు బంగారు కోటింగ్ వేసి తంత్రాలంటూ ప్రజల మోసం చేస్తున్న స్వామీజీ..కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో తూరపాటి బాలయ్య అనే దొంగ స్వామిని చాట్రాయి నుండి పోలవరం వెళ్ళే మార్గంలో అరెస్టు చేసిన పోలీసులు..దొంగ స్వామీజీలను నమ్మి ప్రజల ఎవరు మోసపోవద్దు ఏదైనా సమాచారం ఉంటే పోలీసు వారికి తెలపండి డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్

## పశువైద్యశిబిరం



పిడుగురాళ్ల పట్టణం, (శుభోదయం న్యూస్): పిడుగురాళ్ల పల్నాడు జిల్లా మాచవరం మండలం. కొత్తగణెఘనిపాడు గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయబడినది. గేదెలు మేకలు గోరెలుకు అన్ని రకాల పరీక్షలు చేసీ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము, సర్పంచ్ నరేంద్ర బాబు, మాజీ సర్పంచ్ బిక్ష మయ. రైతులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




ఒంగోలు, శుభోదయం న్యూస్ : ఒంగోలు మున్సిపల్ హైస్కూల్లో 1974 బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం 51వ సంవత్సరం మడనూరు బీచ్ వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుమారుగా 80 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఉదయం నుండి ఆటల పోటీలు డాన్సులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు మ్యాజిక్ షో ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ నిర్వహించారు అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 50 సంవత్సరాలు తర్వాత ఇలా కలుసుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అలాగే ఇలాంటి కార్యక్రమాలు మేము ప్రతి సంవత్సరం కూడా అందరం కలిసి నిర్వహించు కుంటా మని తెలిపారు అలాగే స్కూల్ కి వెళ్లే రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను చిలిపి చేష్టలను గుర్తు చేసుకొని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కారుమూడి ఆంజనేయులు దండు అంజిరెడ్డి ఎలమంద బాబు షేక్ సిరాజ్ ఆరీగ మల్లికార్జున మొలకల పల్లి వెంకటేశ్వర్లు నాగమల్లేశ్వరి గిరిజ చివుకుల అనురాధ ఉషా. ఉమామహేశ్వరి డాక్టర్ రాధా రాణి మరియు 1974 పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ పురస్కార అవార్డు గ్రహీత యర్రగొండపాలెం సీఐ ప్రభాకర్ రావుని సన్మానించిన టీడీపీ నాయకులు



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): నిన్న జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు పురస్కారాన్ని అందుకున్న యర్రగొండపాలెం సర్కిల్ సీఐ ప్రభాకర్ రావుని టీడీపీ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో సీఐ ప్రభాకర్ రావు సేవలను కొనియాడారు. నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ అమలు పరచడంలో, కేసుల పరిష్కారంలో త్వరగతిన చొరవ చూపినందుకు జిల్లా యంత్రాంగం గుర్తించి ఉత్తమ పురస్కారం అందించినందుకు, నియోజకవర్గానికి పేరు తీసుకువచ్చినందుకు టీడీపీ నాయకులు సీఐ ప్రభాకర్ రావుని అభినందించారు. ఇలాగే తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్ రావు, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), టీడీపీ నాయకులు మంత్రు నాయక్, సత్యనారాయణ గౌడ్, రెంటపల్లి సుబ్బారెడ్డి, వెంకట్రావు గౌడ్, నక్కా రాములు, కిషోర్ సింగ్, శనగా వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరిగడ్డి లారీకి విద్యుత్ తీగలు తగిలి మంటలు - తృటిలో తప్పిన ప్రమాదం



రెంటచింతల, మండల రిపోర్టర్ - పల్చూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : వరిగడ్డి లోడుతో వస్తున్న మినీ లారీకి విద్యుత్ తీగలు తగిలి నిప్పంటుకుని మంటలు రేగగా, దీన్ని గమనించిన స్థానికులు లారీ డ్రైవర్ ను అప్రమత్తం చేసి, అగ్నిమాపక సిబ్బందికి సకాలంలో సమాచారం ఇవ్వడంతో తృటిలో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. కండ్లకుంట గ్రామానికి చెందిన రైతు ఇంజమూరి రాజు వరిగడ్డి కొనుగోలు చేసి రెంటాల వైపు నుంచి మినీ లారీలో తరలిస్తుండగా స్థానిక బ్రహ్మయ్య బావి సెంటర్ కు చేరుకోగానే అక్కడ ఉన్న విద్యుత్ తీగలు వరిగడ్డి కట్టలకు తగిలి మంటలు చెలరేగాయి. ఆ మార్గంలో వెళుతున్న వాహనదారులు, స్థానికులు లారీ డ్రైవర్ ను అప్రమత్తం చేయడంతో డ్రైవర్ వాహనాన్ని మెయిన్ రోడ్డు వద్దకు తీసుకెళ్లడంతో అక్కడివారు మంటలపై నీళ్లు చల్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మంటల్లో మినీ లారీ పాక్షికంగా దెబ్బతినగా,వరిగడ్డి కట్టలు పూర్తిగా దగ్ధం కావడంతో రూ. 50,000 నష్టం వాటిల్లిందని బాధితులు రాజు వాపోయాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖాధికారి కె సునీల్ సిబ్బందితో వచ్చి మంటలను ఆర్పివేయడంతో ప్రమాద నష్టం తగ్గింది.

## శాంతమ్మ మాట ఇస్తే చేసి చూపిస్తారు.. నాగర్పమ్మ ఆలయానికి రెండు లక్షల విరాళం అందజేత...



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర శుభోదయం న్యూస్ (వరికుంటపాడు, ఉదయగిరి): ఈ నెల 31వ తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విశాఖపట్నంలో ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలకు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆయన సతీమణి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి ఈ మహాసభలకు లక్ష రూపాయల చెక్కును విద్యార్థి సంఘ నాయకులకు అందజేశారు. జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆత్మకూరు శాసనసభ్యులుగా ఆనం రామనారాయణ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులుగా కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులుగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలవాలని పలు ఆలయాలలో మేకపాటి శాంతి కుమారి మొక్కుకున్నారు. గెలిచిన వెంటనే సొంత గ్రామమైన కంప సముద్రం లో శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి ఎంతో చరిత్ర కలిగినటువంటి శ్రీ నాగర్పమ్మ ఆలయం అభివృద్ధికి నోచుకోలేదు ఆలయం మరమ్మత్తుల కోసం 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మేకపాటి శాంతి కుమారి గ్రామస్తులకు అందించారు. అదేవిధంగా వింజమూరు గ్రామం లోని శ్రీరామచంద్రుడి ఆలయానికి సొంత నిధులతో విగ్రహాలను అందించారు. శాంత కుమారి మాట ఇస్తే చేసి చూపిస్తారని గ్రామస్తులు ఆమెను అభినందించారు. విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించినటువంటి మేకపాటి దంపతులను విద్యార్థి సంఘాల నాయకులు అభినందించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని చిన్న భిన్నం చేసిందని ఎన్నో కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి





దోర్నాల మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా, దోర్నాల మండలంలో సేఫ్టీ డ్రైవర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ షేక్ షేక్షావలి వలీమా రిసెప్షన్ వేడుకలోపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఈ వేడుకలో దోర్నాల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంటా రమణారెడ్డి, దోర్నాల మండలం వైఎస్ఆర్ పార్టీ ప్రధాన అధ్యక్షులు షేక్ మజీద్, దోర్నాల మండలం వైయస్సార్ పార్టీ వైస్ సర్పంచ్ షేక్ రసూల్ మరియు దోర్నాల మండల నాయకులు ఒంటేరు నాగేశ్వరరావు, రామారావు, మరియు దోర్నాల మండల వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## కొండమోడులోని ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో విద్యుత్ అధికారుల సమీక్ష



పిడుగురాళ్ల, శుభోదయం న్యూస్ : విద్యుత్ శాఖ ఎస్ ఈ గౌరవనీయులైన డాక్టర్ పి విజయకుమార్ పిడుగురాళ్ల సబ్ డివిజన్లోని విద్యుత్ అధికారులతో కొండమోడులోని ఎలక్ట్రిసిటీ కార్యాలయము నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించాలని పెండింగ్ వర్క్స్ పూర్తి చేయాలని సూచించారు. రేపు పిడుగురాళ్లలో జరగనున్న రథం తిరునాళ్ల సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఏడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి నాగ సురేష్ బాబు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి. మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మలను కలిసిన వైసిపి ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనవుడు వైఎస్ఆర్సిపి ఐటి విభాగం అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ సోమవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ను , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ కుమార్ రెడ్డి ను,మాజీ ఎమ్మెల్యే



కంగాటి శ్రీదేవమ్మ లను మర్యాదపూర్వకంగా కలిశారు. తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి కు ఇటీవల వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ అధ్యక్షులుగా వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ప్రకటించింది. దీంతో చంద్రశేఖర్ రెడ్డి స్థానిక మండల వైసీపీ నాయకులు తో కలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారం లో లేకపోయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ముందుండాలని తమకు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లు తెలియజేశారని, అందువల్ల టిడిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వైఎస్ఆర్సిపి తరపున పోరాటాలు చేసినందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.1080 కోట్లతో 21,220 కి. మీ మేర గుంతల రహిత రోడ్లు..: మంత్రి బి. సి. జనార్ధనరెడ్డి



ఏలూరు, జనవరి 27 (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో గుంతల రహిత రహదారులే లక్ష్యంగా రూ. 1080 కోట్లతో 21,220 కి.మీ మేర పనులు చేపట్టి ఇప్పటికే 12,724 కి.మీ మేర రోడ్లపై గుంతలు పూడ్చినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి. సి. జనార్ధనరెడ్డి వెల్లడించారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక రెవిన్యూ అతిధి గృహంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో పాల్గొని రాష్ట్ర, జిల్లాలో రోడ్ల అభివృద్ధి పనులు ప్రగతిని వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి బి.సి. జనార్ధనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు మెరుగైన రహదారులు అందించాలనే లక్ష్యంతో రూ. 1080 కోట్ల నిధులతో రోడ్ల మరమ్మతు పనులు చేపట్టామన్నారు. వీటిలో ఇప్పటికే 65 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. రోడ్ల మరమ్మత్తులను వేగంగా పూర్తిచేసే క్రమంలో నాణ్యత విషయంలో రాజీలేకుండా రోడ్ల నాణ్యతా ప్రమాణాలపై థర్డ్ పార్టీ ద్వారా విచారణ చేయనున్నామన్నారు. ఎక్కడైనా నాణ్యత ప్రామాణాలు లోపిస్తే అధికారులపై కూడా చర్యలుతీసుకుంటామన్నారు. 2014-19 మధ్య రహదారుల కొరకు ఆనాటి టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 11 వేల 468 కోట్లు ఖర్చుచేశామన్నారు. అయితే గత ప్రభుత్వం రూ. 16 వేల 852కోట్లు కేటాయించి కేవలం 7వేల 334 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. అందులో మళ్లి తిరిగి రూ. 2,300 కోట్లు బకాయిలు పెట్టారన్నారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 180 రోజుల్లోనే రూ. 1066 కోట్ల బకాయిలు చెల్లించామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ హెచ్ ఎ1, మోర్త ద్వారా మొత్తం 133 ప్రాజెక్ట్ ల్లో రూ. 77 వేల 967 కోట్లతో 3,463 కి.మీ మేర జాతీయ రహదారి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మరమ్మతులు చేయలేని స్థితిలో ఉన్న రోడ్ల స్థానంలో గౌ. ముఖ్యమంత్రి వారి సూచన మేరకు రూ. 1149 కోట్ల వ్యయంతో కొత్త రోడ్లను నాబార్డు నిధులతో చేపట్టనున్నట్లు మంత్రి జనార్ధనరెడ్డి వెల్లడించారు. రోడ్లపై ముళ్లకంపలను తొలగించి రూ. 33 కోట్ల వ్యయంతో 23 వేల 521 కి.మీ మేర జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, వంటి ప్రక్క రాష్ట్రాలు సైతం ఆంధ్రప్రదేశ్ రోడ్లను స్టడీచేసే పరిస్థితి ఉందన్నారు. నాడు పక్క రాష్ట్రాలకు మనరోడ్లు మోడల్ గా నిలిస్తే నేడు రాష్ట్రంలో రోడ్లు అవహేళన చేసేలా గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దిగజార్చిందన్నారు. గతంలో కె.టి.ఆర్. రాష్ట్రంలో రోడ్ల దుస్థితి గురించి చేసిన విమర్శలు రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు. గతంలో ఎంతో గొప్పగా బ్రతికే ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో మొత్తం 12 వేల 653 రాష్ట్ర హైవేలు ఉండగా వీటిలో 10 వేల 200 కి.మీ మేర పిపిపి పద్ధతిలో నిర్మాణం చేపట్టే ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 2019 ఫిబ్రవరి లో ఎన్ డి బి ద్వారా జిల్లా, మండల కేంద్రాల రోడ్ల అనుసంధానం కోసం ఫేజ్-1 కింద రూ. 3014 కోట్లతో చేపట్టిన 1244 కి.మీ రోడ్లు మరియు 2 బ్రిడ్జిలనిర్మాణం పనుల్లో 26 శాతం పనులు పూర్తిచేయడం, నేడు కాంట్రాక్టర్లకు భరోసా కల్పించి గతంలో ఆగిన పనులను మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో రూ. 98 కోట్ల తో 174 రోడ్ల మరమ్మతు పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇవి కాక వరదల్లో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో పెదవాగు ప్రాజెక్ట్ నుండి వరద నీటి మూలంగా పోయిన రహదారులు మరమ్మతులకు నూజివీడులో పెద్దచెరువు గండి వలన పాడైన రహదారి మరమ్మతులకు రూ. 4 కోట్లు మంజూరు చేశామన్నారు. సిఆర్ఎఫ్ నిధుల కింద రూ. 43.05 కోట్ల తో రెండు పనులు జరుగుతున్నాయన్నారు. షెడ్యూల్ ట్రైబ్ కాంపోనేట్ కింద రూ. 34.50 కోట్లతో బూర్గంపాడు- అశ్వారావుపేట రహదారి పనులు సాగుతున్నాయన్నారు. ప్రధాన రహదార్ల మరమ్మతుల కింద ఏలూరు-మేడిశెట్టివారిపాలెం, సిద్ధాంతం-పెదఎడ్లగాడి, భీమవరం-గుడివాడ మూడు ప్రధాన రహదారి పనులు జరుగుచున్నాయన్నారు. గౌ. ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు రూ. 15 కోట్లతో ఏలూరు శనివారపుపేట వద్ద బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు రూపొందించి ఆమోదం పొందే దిశలో ఉన్నాయన్నారు. నూజివీడు బైపాస్ కొరకు భూసేకరణ జరుగుచున్నదని, బైపాస్ నిర్మాణం కొరకు రూ. 25 కోట్లు మంజూరు చేశామన్నారు. రైల్వే ఎల్ సి నెం351 వద్ద ఆర్ఓబి నిర్మాణానికి రూ. 40 కోట్లతో పరిపాలన మంజూరి దశలో ఉందన్నారు. రాష్ట్రం, జిల్లాలో చేపట్టిన గుంతల రహిత రహదారుల నిర్మాణాలను ఫిబ్రవరి నాటికి పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ జి. జాన్ మోషే ,ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, తహశీల్దారు జి.వి. శేషగిరి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరకు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): ఏపీ మార్క్ ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరకు కందుల కొనుగోలు కేంద్రంను తుగ్గలి లో సోమవారము ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తుగ్గలి మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ తుగ్గలి మండలంలో ఖరీఫ్ 2024 నందు 24,815 ఎకరాలను సాగు చేయడం జరిగిందన్నారు . ప్రభుత్వము కందులను ఒక క్వింటానికి 7,550 రూపాయలకు చొప్పున కొనుగోలు చేస్తుందని, కంది పంటను సాగు చేసి ఈ కేవైసీ చేసుకున్న రైతులు ప్రభుత్వ మద్దతు ధర కోసం మీయొక్కరైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకుకందులను తెచ్చేముందు నాణ్యత ప్రమాణాలు ఈ క్రింది విధంగా ఉండాలన్నారు. తేమ శాతం ( 12 లోపల ), ఇతర వ్యర్థ పదార్థాలు (2 లోపల). ఇతర తినదగిన గింజలు (1 లోపల),. ఇతర పంట గింజలు (3 లోపల). దెబ్బతిన్న గింజలు (3 లోపల,)ముతక / పూర్తిగా తయారుకాని గింజలు (3 లోపల), పాక్షికంగా దెబ్బతిన్న రంగు మారిన / విరిగిన గింజలు (3 లోపల). పురుగు కుట్టిన గింజలు (3 లోపల)అలాగే రైతులు కందుల కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు ఆదార్ జిరాక్స్,పంట పొలము 1బి జిరాక్స్, బ్యాంకు అకౌంట్ బుక్ జిరాక్స్ తీసుకొని రావాలన్నారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ రవి ప్రసాద్ , బత్తిన వెంకటరాముడు, మనోహర్ చౌదరి,ఎంపీటీసీ రాజు, తిరుపాల్ నాయుడు, నబి రసూల్ , కే. వెంకటేష్, బి . చంద్రశేఖర్ యాదవ్,వెంకటరాముడు చౌదరి. క్రిష్ణ,మునెప్ప, వెంకటేష్ ,వెంకటస్వామి ఇతర నాయకులు, ఏపి మార్క్ ఫెడ్ సిబ్బంది శశిధర్ , వ్యవసాయ సిబ్బంది ఏఈఓ సరస్వతి, లక్ష్మీనారాయణ, మల్లేష్, స్రవంతి, లోహిత్ కుమార్, సాయినాథ్ రెడ్డి, మహేష్ ,బాలమ్మ , నాగార్జున, చైతన్య కుమారి,గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సైదాపురంలో జోరుగా బెల్టు షాపులు చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ



నెల్లూరు జిల్లా సైదాపురం ప్రతినిధి (శుభోదయం న్యూస్) : నెల్లూరు జిల్లా మండల కేంద్రమైన సైదాపురం లో జోరుగా బెల్ట్ షాపుల హవా నడుస్తున్న,సంబంధిత ఎక్సైస్ శాఖ మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదంటూ గ్రామంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం తెల్లవారుజామునుంచే కొంతమంది బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇళ్లల్లోనే మద్యం బాటిల్లను విక్రయిస్తూ మద్యం బాబు ల నుంచి అధిక మొత్తంలో సొమ్మును వసూలు చేస్తూ బెల్ట్ షాపులు నడుపుతున్నారు.కొంతమంది బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇంటినే షాపులుగా మార్చేసి ఇళ్లల్లోనే మద్యం బాటిల్లను విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ఎక్సైజ్ శాఖ మాత్రం అదేమీ పట్టనట్టు నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తుందని పలువురు మండిపడుతున్నారు.ఎక్సైజ్ శాఖ మాత్రం తూ తూ మంత్రంగా దాడులు నిర్వహించి బెల్ట్ షాపుల నిర్వాహకల నుంచి కొంతమేర సొమ్మును లంచం రూపంలో వసూలు చేసి చూసి చూడనట్టు వెళ్తున్నారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.సైదాపురంలోని బెల్ట్ షాపుల వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా ముందుకు సాగిపోతున్నాయని అంతేకాకుండా దాడులు చేసినప్పుడు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి కొంతమేర లంచం రూపంలో నగదును సమర్పిస్తే కేసులు పెట్టకుండా సైలెంటుగా వెళ్లిపోతున్నారని జాగ్రత్తగా ఉండండి మీకు ఎటువంటి ఇబ్బంది లేదు జాగ్రత్తగా చేసుకొండి అంటూ వారికి మనోధైర్యాన్ని ఇచ్చి మరి వెళ్తున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.ఇ కనైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ సైదాపురంలో ఉన్నటువంటి బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాలని అక్రమ మద్యం అమ్మకాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అదేవిధంగా స్థానికులు కోరుకుంటున్నారు.

# టంగుటూరు ఎంఈఓ కార్యాలయాన్ని అస్మిక తనిఖీ చేసిన - ఆర్ జె డి లింగేశ్వర రెడ్డి



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు ఎంఈఓ కార్యాలయాన్ని సోమవారం గుంటూరు ప్రాంతీయ సంచాలకులు (ఆర్ జె డి) లింగేశ్వర రెడ్డి సోమవారం స్థానిక ఎంఈఓ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకమీదట ఉన్నత పాఠశాలలో చదువుతున్న 3, 4, 5 తరగతుల విద్యార్థుల్ని స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో కలపడం జరుగుతుందన్నారు. ప్రైమరీలో 60 మంది విద్యార్థుల కంటే ఎక్కువ ఉన్నట్లయితే దానిని ఆదర్శ పాఠశాలలుగా మార్చనున్నట్టు తెలిపారు. అందులో 5 క్లాసులకు 5 మంది ఉపాధ్యాయులు ఉంటారన్నారు. దానివలన గుణాత్మక విద్యను అందించవచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేయడం జరిగింది. 6, 7, 8 తరగతుల్లో 60 మంది లోపు విద్యార్థులు ఉన్నట్లయితే ఆ ప్రాథమికోన్నత పాఠశాలను ప్రైమరీ చేయనున్నట్లు తెలిపారు. 60 మంది విద్యార్థుల పైన ఉండి ఆట స్థలము సొంత భవనాలు ఉన్నట్లయితే ఆ ఉన్నత పాఠశాలను హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఏపి పాఠశాలల్లో ఎంతెంత రోల్ ఉందో పరిశీలించడం జరిగింది. ఇదిలా ఉండగా ఎక్కడైనా విద్యార్థుల బోగస్ ఎన్రోల్ ఉన్నట్లయితే ఆ ప్రధానోపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విద్యాధికారి చంద్రమౌళీశ్వరరావు డిసీబీసీ కార్యదర్శి ఎం శ్రీనివాస్ టంగుటూరు మండల ఎంఈఓలు చెంచు పున్నయ్య తన్నీరు బాలాజీ క్లస్టర్ హెచ్ఎంలు తులసి ప్రభ సుధారాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# దోర్నాల మండల ఎంపీడీఓ నాసర్ రెడ్డికి ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగాగణ సన్మానం




దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎంపీడీవో నాసర్ రెడ్డి కి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా



మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా, సోమవారం దోర్నాల మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర%చీఖజ% ప్రధాన కార్యదర్శిబట్టు సుధాకర్ రెడ్డి, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, తాతిరెడ్డి మరియు జనసేన పార్టీ నాయకులు కే మురళి ఎంపీడీవో నాసర్ రెడ్డి గారిని పూలమాలతో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దోర్నాల మండలంలోని సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీడీవో నాసర్ రెడ్డిగారిని పూలమాలతో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కొండపిలో జరిగిన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం!

## నేడు సింగరాయకొండలో జరగనున్న ఉపకరణాల గుర్తింపు శిబిరం.




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- నియోజకవర్గ కేంద్రమైన కొండపి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో దివ్యాంగులు వయోవృద్ధులకు సంబంధించిన ఉపకరణాల గుర్తింపు పరీక్ష కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి జి అర్చన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా అర్హులను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇదిలా ఉండగా నేడు (మంగళవారం) సింగరాయకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో దివ్యాంగుల వయోవృద్ధుల ఉపకరణ గుర్తింపు శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేయడం జరిగింది.

# సువర్ణ లక్ష్మిని అభినందించి, ప్రశంసా పత్రం అందజేసిన డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): 2010వ సంవత్సరము నుంచి పామూరు 6వ గ్రామ సంఘం వివోఏ (వెలుగు) గా ఉత్తమ సేవలు అందించిన పామూరు వాసవి క్లబ్ కార్యదర్శి గాదంశెట్టి సువర్ణ లక్ష్మి ని ఉత్తమ వివోఏ గా ఎంపిక చేసి అభినందించి ప్రశంసా పత్రం అందజేసిన డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్. ఈ సందర్భంగా ఉత్తమ వివోఏ గా ప్రశంసలందుకున్న సువర్ణ లక్ష్మి మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు తనకు సహకరించిన ఉన్నతాధికారులకు, సహచర సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే బేబీనాయన మీద వచ్చిన ఆరోపణలను ఖండించిన అడ్వకేట్ గంటి శర్మ..



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన, శ్రీనివాస్,(శుభోదయం న్యూస్): లోకాయుక్తలో ఎమ్మెల్యే బేబీనాయనపై నమోదైన ఫిర్యాదు పూర్తిగా నిరాధారమైనదని తెలిపారు. గొల్లపల్లి రెవెన్యూకి సంబంధించిన సర్వే నంబరు 632,633,634,635 భూములను ఎమ్మెల్యే ఆక్రమించుకున్నట్లు కంప్లైంట్ (నం.2258/20241) నమోదయ్యిందని, అసలు ఫిర్యాదిదారులు ఆరోపిస్తున్న భూమికి, ఈ సర్వే నంబర్లకి సంబంధం లేదని స్పష్టం చేశారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం తమవద్ద నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిన భూమి కన్నా అదనంగా తీసుకున్న నేపథ్యంలో, రాజా ఆర్.వీ.ఎస్.కే.రంగారావు (బేబీనాయన తాత) 1978లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే, కోర్టులో విచారణ కొనసాగుతున్న సమయంలోనే, 1991లో ఈ 8 ఎకరాల భూమిని కొందరికి అప్పటి ప్రభుత్వం కేటాయించింది(డి-పట్టా)..కానీ, ప్రభుత్వం భూమి ఇచ్చినప్పటినుంచి వారు(డి-పట్టా పొందిన అసలు వ్యక్తులు) ఏనాడూ సాగు చేయలేదు.నోట్: ఇప్పుడు ఆరోపిస్తున్న వారికి ఈ భూమికి ఎటువంటి సంబంధం లేదు..మొదటగా ప్రభుత్వం నుంచి పట్టా పొందినవారు వేరు)2007వ సంవత్సరంలో పార్వతీపురం ఆర్డీవో మరియు అప్పటి బొబ్బిలి తహసీల్దారు జరిపిన విచారణలో కూడా ఆ భూమిలో ఎటువంటి సాగు జరిపినట్లు దాఖలా లేనందున, తిరిగి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.అప్పటికే తమవద్ద నుంచి అదనంగా ప్రభుత్వం భూమిని స్వాధీనంచేసుకుంది అని, తమ భూమి తమకు అప్పగించాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రాజవంశీయులకు తిరిగి ఆ భూమిని అప్పగించాలని 2017లో హైకోర్టు ఉత్తరువులు జారీచేసింది..న్యాయస్థానం ఆదేశానుసారం ప్రభుత్వ అధికారులు 2018లో 8ఎకరాల భూమిని రాజవంశీయులకి అప్పగిస్తున్నట్లు 993/75/.31.08.2018) ఆర్డర్ విడుదల చేశారు. ఆ భూమికి (సర్వే నెంబర్ 619-2) సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలను తేదీ18/07/2019లో ఇవ్వడం జరిగిందని వివరించారు.బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ బేబీనాయనపై బురదజల్లే విధంగా ఈ ఆరోపణలు చేస్తున్నారని, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బేబీ నాయన ఎటువంటివారో తెలుసునని, ఇలాంటి తప్పుడు ఆరోపణలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు..అవసరమైతే ఆరోపణలు చేసినవారిపై పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

# వెంటనే కొత్త అక్రిడిటేషన్ లు ఇవ్వాలి: జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

## వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ

## ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలి



యాడికి జనవరి 27 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ) : అక్రిడిటేషన్ గడువు పొడిగించకుండా వెంటనే కొత్త అక్రిడిటేషన్ లు ఇవ్వాలి అని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకుల డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకులు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు జర్నలిస్ట్ సంక్షేమం కొరకు దశాబ్దాల కాలం నుండి పలు పోరాటాలు ఉద్యమాన్ని నిర్వహిస్తూ ముందుకెళున్నామన్నారు. అయితే ఇప్పటివరకు పలు విషయాల పట్ల సంపూర్ణమైనటువంటి పరిష్కారం లేదని అందుకే మా డిమాండ్లను మరొక్కసారి మీకు వినిపిస్తున్నామన్నారు.అర్హత కలిగిన జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ వెంటనే మంజూరు చేయాలి.ఫిబ్రవరి వరకు పొడిగించిన అక్రిడేషన్లను, తిరిగి గడువు పొడిగించకుండా కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి. వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించి ఇవ్వాలి.టోల్ గేట్లలో జర్నలిస్టులకు వెసలు బాటు కల్పించాలి.అక్రిడిటేషన్ కమిటీలో జాప్ యూనియన్ వారికి అవకాశం కల్పించాలి.పై డిమాండ్లను పరిశీలించి మా సమస్యలు వెంటనే పరిష్కారించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ డిమాండ్లను పరిశీలిస్తామన్నారు. వెంటనే న్యాయపరమైన కమిటీని ఏర్పాటుచేసేలా ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. మీ డిమాండ్లను అన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జోగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జీవన్, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బండారు బాలకృష్ణ, రహంతుల్లా, బండారు ధనుంజయ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం




యాడికి జనవరి 27 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ): జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం జిల్లా జనరల్ బాడీ మీటింగ్ అనంతపురం ఆర్ %d% బి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగేంద్ర యాదవ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జీవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన యొక్క జాప్ మన పేరు చెప్పుకుంటూ పున్నమిరాజు బ్యాచ్ చేసేటటువంటి పనుల పైన ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఎప్పటికప్పుడు మన యొక్క సభ్యులు సభ్యత్వాన్ని పెంచుకుంటూ పోవాలని నియోజకవర్గాల కమిటీలను అతి త్వరగా వేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశాలను ప్రతి ఒక్కరు కూడా నేర్చుకోవాలని పున్నం రాజ్ బ్యాచ్ వారి యొక్క కమిటీలను కూడా శాశ్వత పరిష్కారం చూపే మార్గంలో ఉప్పల లక్ష్మణ్ ఉన్నారని ఇప్పటికే పలు విషయాలలో మనం ముంద ఉన్నామని జిల్లా అధ్యక్షులు ప్రతి సభ్యులకి తెలియజేశారు . భవిష్యత్తు రాష్ట్ర కమిటీ ఎన్నికలు పిలుపునిచ్చిన ప్రతి సభ్యుడు ఒక్కొక్కరు పదిమంది చేసి చొప్పున జిల్లా 500 మంది పై సభ్యులు ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.ఇందుకు అనుగుణంగా ప్రతి సభ్యుడు కూడా చాకచక్యంగా హుషారుగా ప్రతి సభ్యులు కూడా మెలగాలని నాగేంద్ర యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రెడ్డి ఉపాధ్యక్షుడు జీవన్ కుమారు ముందుకు అనుగుణంగా కమిటీని నడిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నలుమూల నుంచి వచ్చినటువంటి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు యాడికి మండల అధ్యక్షుడు పాల్గొన్నారు.

# సింగరాయకొండ జనసైనికుడి కుటుంబానికి జనసేన నుంచి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలం మూలగుంటపాడుకు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సుంకే రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో, జనసేన పార్టీ ఆయన కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా సహాయం అందజేసింది.మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, ప్రమాద బీమా చెక్కును మరణించిన రమేష్ తల్లి గారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేవలం రూ. 500 సభ్యత్వం తీసుకుంటే, ప్రమాదం కారణంగా మరణించిన కార్యకర్తల కుటుంబాలకు జనసేన తరపున రూ. 5 లక్షల బీమా అందించబడుతుంది" అని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారి ఆలోచన ప్రకారం, ప్రతి కార్యకర్తకు అండగా నిలిచే విధంగా క్రియాశీలక సభ్యత్వాన్ని రూపొందించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ షేక్ రియాజ్, సెంట్రల్ ఆంధ్ర జోన్ సభ్యుడు యన్నం రాము, మూలగుంటపాడు జనసేన నాయకులు పాడె సురేష్, చొప్పర రాణప్రతాప్, పళని రాజా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ వారి భవిష్యత్తును నిర్దేశించే కీలక సమయం : డాక్టర్ గీతా రాణి




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి చాలయ్య (శుభోదయం న్యూస్ ): సింగరాయకొండలోని స్మార్ట్ జెన్ జూనియర్ కళాశాలలో నేడు జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు ఫారెవెల్ పార్టీని నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్మార్ట్ జెన్ %d% పి ఎన్ సి ఏ విద్యాసంస్థల అధినేత్రి డాక్టర్ గీతా రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తన ప్రసంగంలో ఆమె మాట్లాడుతూ, "విద్యార్థి దశ భవిష్యత్తును నిర్దేశించే కీలక సమయం. క్రమశిక్షణ, కృషి, మరియు సృజనాత్మకతతో విజయం సాధించాలి" అని సూచించారు. కళాశాల చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్మార్ట్ జెన్ ఐఐటీ నీట్ అకాడమీలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు పాటలు, నృత్య ప్రదర్శనలు, మరియు సందేశాత్మక కళారూపాలు చూపించి సభను హోరెత్తించారు. సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకమైన ప్రదర్శనలు, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# వైసీపీ కార్యకర్తను పరామర్శించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



దోర్నాల మండలం రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోఇటీవల బ్రెయిన్ సర్జరీ చేయించుకుని ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్న వైయస్సార్సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇబ్రహీం ను పరామర్శించిన వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, దోర్నాల మండల వైయస్సార్సీపీ అధ్యక్షులు గంటా రమణారెడ్డి, షేక్ మజీద్, షేక్ రసూల్, అలాగే దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు...!! అందరూ పాల్గొని షేక్ ఇబ్రహీంను పరామర్శించారు.

## శ్రీకృష్ణదేవరాయలు గారి 555వ జయంతిని ఘనంగా నిర్వహించిన కాపు సంఘం నాయకులు



దోర్నాల, శుభోదయం న్యూస్ : ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం లోని శ్రీకృష్ణ దేవరాయలు గారి 555 వ జయంతిని ఘనంగా నిర్వహించిన దోర్నాల మండల కాపు సంఘ నాయకులు. ముందుగా



శ్రీకృష్ణదేవరాయలు విగ్రహమునకు పూలమాల జయంతిని ఘనంగా జరిపారు. తదనంతరం దోర్నాల గవర్నమెంట్ హాస్పిటల్ లోని పేషెంట్లకు బ్రెడ్డు పండ్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కాపు సంఘం నాయకులు,జనసేన పార్టీ నాయకులు కే మురళి, పాండు, మరియు దోర్నాల మండలంలోని కాపు సంఘం నాయకులందరూ పాల్గొని శ్రీకృష్ణదేవరాయలు జయంతిని ఘనంగా జరిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు



మధిర, జనవరి 27, (శుభోదయం న్యూస్): మధిర మండలం మాటూరు గ్రామంలో మేడిశెట్టి రమేష్, అన్నపూర్ణ దంపతుల కుమార్తె, కుమారుడు నూతన వస్త్రాలంకరణ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు. చీల్ల శ్రీనివాసరావు కుటుంబానికి పరామర్శ.మధిర మండలం మాటూరు గ్రామంలో బీసీ కాలనీ నందు చీళ్ల శ్రీనివాసరావు ఇటీవలే ప్రమాదంలో కాలుకు గాయం అయ్యి ఆపరేషన్ జరగగా వారిని డా.కోట రాంబాబు పరామర్శించారు. వారి రిపోర్ట్ అన్నీ పరిశీలించి వారు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు.రాంబాబు వెంట గ్రామ మాజీ సర్పంచ్ కాశీ కోటేశ్వరరావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పేదవాడైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందాలి



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):- కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం లో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు వడ్ల బస్వరాజు మాట్లాడుతూ మండల కేంద్రం లో ముందు పథకాల అమలు యూనిట్ ల పరంగా గ్రామపంచాయితీ ఎన్నుకోవాలి అలాగే ఆత్మీయ భరోసా పథకం అమలుకు జాబ్ కార్డు ఉండి ఉపాధి హామి పథకం లో పని చేసి అన్న వాళ్ళే ఈ పథకానికి అర్హులని నిబంధన పెట్టారు.ఈ నిబంధన వలన ఆటో డ్రైవర్లు,ట్రాక్టర్ డ్రైవర్లకు అలాగే బతుకుతెరువు కోసం హైదారాబాద్ వంటి నగరాలకు వెళ్లి ఇతర కంపనిలో పని చేస్తున్న వలకు ఈ పథకాలకు అనర్హులు గా తెలుస్తున్నారు.వెంటనే ఈ నిబంధనను తొలగించి గుంట భూమి లేని ప్రతీ ఒక్కరికీ ఈ పథకం అమలు చేయవలసింది గా ఆయన పేర్కొన్నారు.

## ఇంజనీర్స్ వితౌట్ బోర్డర్స్ ఇండియాలో సిబిఐటి విద్యార్థులకు అవార్డులు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): జనవరి 24నాడు అంతర్జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇంజినీర్స్ వితౌట్ బోర్డర్స్ ఇండియా (ఈడబ్ల్యూబీ ఇండియా) ఓ విశిష్ట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సిబిఐటిలో గల ఇంజనీర్స్ వితౌట్ బోర్డర్స్ చాప్టర్ విద్యార్థులు ఇ-లెర్నింగ్ సెంటర్లపై ప్రదర్శను చేసినందుకు బెస్ట్ ప్రెజెంటేషన్ అవార్డు లభించింది. విద్యార్థి అధ్యక్షుడు మహ్మద్ ఖాజా షుజా ఉద్దీన్, అధ్యాపక సమన్వయకర్త ఎన్. లలిత కుమారి మార్గదర్శకత్వంలో ప్రెసెంటేషన్ చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె నైపుణ్యం, ప్రోత్సాహం మరియు అంకితభావం ఈ చొరవ విజయంలో కీలక పాత్ర పోషించాయని సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు, స్టూడెంట్ అఫైర్స్ అండ్ ప్రోజెషన్ డైరెక్టర్, పిఆర్ఓ డాక్టర్ జి.ఎన్.ఆర్. ప్రసాద్ మరియు ఇతర సిబ్బంది ఇంజనీర్స్ వితౌట్ బోర్డర్స్ క్లబ్ సభ్యులను తెలుపుతూ అభినందించారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ బాన్సువాడ ను భంగారు వాడ గా మారుస్తున్న పోచారం





బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు బాన్సువాడ గ్రామీణ, నస్రుల్లాబాద్, మోస్రా మండలాల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 181 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు..పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్యామల శ్రీనివాస్ , వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా గారు,ఆయా మండలాల తహసిల్దార్ లు, బాన్సువాడ పట్టణ,బాన్సువాడ గ్రామీణ ,నసురుల్లాబాద్, మోస్రా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, లబ్ధిదారులు.మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు.... బాన్సువాడ పట్టణంలోని 41 మంది లబ్ధిదారులకు రూ.41,04,756/- బాన్సువాడ గ్రామీణ మండలం 77 మంది లబ్ధిదారులకు రూ.77,08,932/-నసురుల్లబాద్ మండలం 32 మంది లబ్ధిదారులకు రూ.32,03,712/- మోస్రా మండలం 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596మొత్తం 181 లబ్ధిదారులకు రూ. 1,81,20,996/- రూపాయలు

## ఫిబ్రవరి 5న హైదరాబాద్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముందు సర్పంచ్ ల నిరసన



(శుభోదయం న్యూస్): ఈ రోజు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశమై ఫిబ్రవరి 5న చలో సెక్రటేరియట్ ముందు నిరసన కార్యక్రమమునకు రాష్ట్రవ్యాప్తంగా అందరు గ్రామ మాజీ సర్పంచ్లు హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య.ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి సంఘం రాష్ట్ర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : రామగుండం నగర కార్పొరేషన్ పాలకవర్గం కాలపరిమితి జనవరి 26,2025 న ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్(పెద్దపల్లి)ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా రామగుండం ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ ,రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## రైతు సంఘం అధ్యక్షులు, దేవాలయ కమిటీ అధ్యక్షులకు ఘన సన్మానం



గుమ్మడిదల, ( శుభోదయం న్యూస్): మండల కేంద్రం గుమ్మడిదలలో నూతనంగా ఎన్నికైన రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డిలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో రైతు సంఘం దేవాలయ కమిటీ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ సర్పంచులు శంకర్, హనుమంత్ రెడ్డి, మొగులయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, యాదవ్ మోహన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఆకుల సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, విజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్తయ్య, ప్రవీణ్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, రాములు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలో సోమవారం రోజున స్థానిక 46వ డివిజన్ కాకతీయ నగర్ లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో బాబా దర్బార్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక ప్రధాన చౌరస్తా నుండి సందల్ గంధం ఊరేగింపు కార్యక్రమం చౌరస్తా నుండి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, తిరుమల్ నగర్ రమేష్ నగర్, మీదిగా ఊరేగింపు



కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా భక్తులు కోలాటాల నిత్యాలతో ఊరేగింపు పాల్గొని దర్బార్ లోకి తీసుకోని వచ్చి ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహిస్తారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే రేపు 28-01-2025 రోజున ఉదయం 8 గంటల నుండి కూల్ పుణ్యా వచనం భజనలు ప్రార్థనలు కార్యక్రమము ఉంటుంది ఇందులో కులమాతాలకు అతీతంగా భక్తులు పాల్గొని బాబా వారి ఆశీర్వాదం తీసుకోవాలని సతీష్ రావు అన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## నిరుపేద యువతి వివాహానికి రూ.10వేల ఆర్థిక సహాయం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తరపున గోదావరిఖని శివాజీ నగర్ కు చెందిన నిరుపేద యువతి వివాహ నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. స్థానిక శివాజీనగర్ కు చెందిన కీ.శే. మహ్మద్ సుబహాన్ గారి కూతురు మహ్మద్ రిజ్వానాకు ఈ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గత 20సంవత్సరాలుగా ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సామాజికంగా ఎన్నోకార్యక్రమాలు నిర్వహిస్తుంది. దానిలో భాగంగా పేద వారికి వివాహాలు,నిరుపేదవిద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ, పేద వారికి ఆఖరి మజిలీ ఖర్చులు, అంత్యక్రియ సంసారాలఖర్చులు,ఉచిత కంటి వైద్య శిబిరాలు,రక్తదాన కార్యక్రమాల ఉచిత డెంటల్ శిబిరాలు అలాగే వివిధ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ అన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు ముందు ముందు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలో అందరూ పాల్గొని చేయూత నివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు మీర్ జాకీర్ అలీ, షేక్ బాజీ, సయ్యద్ జానీ, మహ్మద్ ఖాసీం, రియాజ్ బేగ్, మహ్మద్ మున్వర్,హాస్సేన్ చిస్తి,ముబీన్, మీర్ ఫయాజ్ అలీ, సయ్యద్ మొయిన్, జహీర్, షఫి, నయీం, తాజ్, రహ్మత్, జీషాన్, బాబా, అల్మారి తాజ్, చోటు, అన్వర్, నిసాద్, ఆఫ్రిద్, అబుబాకర్,టిప్పు సుల్తాన్, సోహెల్, అజార్, పురాన్ అధిక సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు, భారత ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి, అమిత్ షా కి ఎమ్మార్పీఎస్ కుల బంధువుల పక్షాన ధన్యవాదాలు

### రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎంఎస్పీ కన్వీనర్ కన్నూరి ధర్మేందర్ మాదిగ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు శుభాకాంక్షలు.ప్రజా ఉద్యమంలోఎన్నో సామాజికఉద్యమాలు చేసి విజయం సాధించిన ఉద్యమ నేత ను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన భారత ప్రభుత్వానికి భారత ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు అమీషా గారికి సహకరించిన వారందరికీ ఎమ్మార్పీఎస్ పక్షాన మాదిగ కుల బంధువుల పక్షాన ధన్యవాదాలు తెలుపుచున్నాము ఈరోజు స్థానిక గోదావరిఖని ప్రధాని చౌరస్తాలో ఎంఎస్పి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ కన్నూరి ధర్మేందర్ మాదిగ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది హాజరైన నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 40 సంవత్సరాల నుండి ప్రజా పోరాటంలో ఉంటూ అణగారిన వర్గాల కోసం ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసి చిన్నపిల్ల ఉండే జబ్బులకు ప్రభుత్వం ఉచిత ఆపరేషన్ ద్వారా ఆరోగ్యశ్రీ సాధించిన వికలాంగులకు పెంచిన వృద్ధులకు వితంతులకు మించిన సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ గారిది తెల్ల రేషన్ కార్డు దారులకు రెండు కేజీల ఇప్పించిన చరిత్ర మందకృష్ణ మాదిగ సొంత కావున దీనిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ గారికి అవార్డు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె బాబు మాదిగ, కోటగిరి పాపయ్య కాసిపేట రాజయ్య, మచ్చ విశ్వాస్, తాళ్లపల్లి లక్ష్మణ్, ఈదునూరి కొమురయ్య, మాతంగి కుమార్, రాచర్ల రాజేశం, కోటపల్లి దుర్గాప్రసాద్, ఇరువురాళ్ల సంతోష్, చిలుక ప్రసాద్, మామిడిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి పట్టణ బంద్ ను విజయవంతం చేయండి

### ఎన్టీపీసీ యాజమాన్యం భూ నిర్వాసితులు జీవితాలను చికటిమయం చేసింది

### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి (శుభోదయం న్యూస్)ఎన్టీపీసీ విస్తరణకుభూములను త్యాగం చేసిన భూ నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతనే ఎన్టీపీసీ యాజమాన్యం అభిప్రాయ సేకరణ చేపట్టాలని 28న ఎన్.టి.పి.సి బంద్ ప్రజలందరికీ విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు ప్రజలను కోరారు.భూ నిర్వసీతులు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే అభిప్రాయ సేజరణ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఎన్టీపీసీ లో ముఖ్య భూమిక పోషించిన కాంట్రాక్టు కార్మికులను ఎన్టీపీసీ యాజమాన్యం విస్మరించిందని కార్మికుల పిల్లలకు మేరుగైనా విద్య వైద్యం సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రామగుండంలోని ఎన్టీ పీసీ విద్యుత్ ప్రాజెక్ట్ దేశానికి వెలుగులు అందిస్తున్నా నిర్వాసితులకుటుంబాలు చీకట్లో ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని, తెలంగాణ స్టేజ్-2లో చేపట్టే 2,400 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం కాలుష్యంగామారుతుందన్నారు.విలువైన భూములు అందిస్తున్న నిర్వాసితులకు ప్రాజెక్టులో ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభావిత, పునరావాస ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి, మౌలిక వస తులు కల్పించాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు కార్పొ రేట్ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు.సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.యాష్పాండ్ నిర్మాణం కోసం 600 ఎకరాలను సేకరించేందుకు ఈనెల 28న ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోందని, అంతకుముందుగానే నిర్వాసితులకు కల్పించే ప్రయోజనాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుందనపల్లి, మల్యాలపల్లె, అక్బర్నగర్, బద్రిపల్లె, మొఘల్పహాడ్, మాతంగి కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. లేకుంటే ప్రజాభిప్రాయ సేకరణను బీఆర్ఎ స్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.

## సిపిఎస్ రద్దు చేయాలి



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, శుభోదయం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం %ఖూా% (ఏకీకృత పెన్షన్ విధానం) విధానాన్ని ఒకటి ఏప్రిల్ 2025 నుండి అమలు పరచాలనే గెజిట్ ను విడుదల చేసిన దృష్ట్యా దీనిని నిరసిస్తూ..మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఏ స్కీం ఇంప్లిమెంట్ చేసుకుంటారో అడిగే అవకాశం ఉన్నందున ఇదివరకే జరిగిన తప్పిదం దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వమైన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %జూా% ను రద్దుచేసి ( పాత పెన్షన్ విధానం)ను మాత్రమే అమలు పరచాలని గౌరవ పాపన్నపేట మండల తహసిల్దార్ సతీష్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో పీఆర్టీయూ పాపన్నపేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు,సురేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి,రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధిరాములు,మండల అసోసియేట్ అధ్యక్షులు సంతోష్ కుమార్,మండల బాధ్యులు మల్లేశం,నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

# చదివిన బడికి సేవా చేద్దాం వైద్య శాస్త్రవేత్త మన్నె ఉపేందర్



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, శుభోదయం న్యూస్: చదివిన బడిని మరవద్దని,పాఠశాలకు తమవంతు సేవా చేయాలని వైద్య శాస్త్రవేత్త మన్నే ఉపేందర్ విద్యార్థులకు సూచించారు.సోమవారం నాడు పాపన్నపేట ఉన్నత పాఠశాలలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని తన సతీమణి వందనతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన




సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను సంపాదించుకున్న ఆస్తుల్లో ఎంతో కొంత సమాజ సేవకు వినియోగించాలని అన్నారు. తనకంటే ధనవంతులు ఎంతోమంది ఉన్నారని తమతోపాటు వారు కూడా వారు సేవ చేస్తే సమాజానికి ఎంతో లబ్ధి చేకురుతుందని పేర్కొన్నారు.సమాజంలో ఎవరు పూలబాటపై పయనించరని,ఎంతటి వారైనా కష్టసుఖాలను ఎదుర్కోవాల్సిందే అన్నారు. తాను ఒబామా వైద్య సలహాదారుగా పనిచేశానంటే దాని వెనుక ఎంతో కష్టం ఉందన్నారు.తాను ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని విద్యార్థులు వివిధ రకాలుగా వినియోగించుకోవడానికి ఏర్పాటు చేశానని కేవలం పత్రికలు పుస్తకాలు చదవడమే కాకుండా సైన్స్ పరంగా తాను తన మిత్రులతో కలిసి అమెరికా నుండి విద్యార్థులకు సైన్స్ క్లాసులు తీసుకోవాలన్న యోచనతో స్క్రీన్ ఏర్పాటు చేశానని అన్నారు.ఈసందర్భంగా విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు.ఆయన రెండు లక్షల వ్యయంతో లైబ్రరీ ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు , స్థానికులు ఆయనను అభినందించారు.ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,పాఠశాల చైర్మన్ భవాని,జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,విశ్రాంత మండల విద్యాధికారి మోహన్ రాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోత్కూర్ స్పెషల్ ఆఫీసర్గా అడిషనల్ కలెక్టర్



మోత్కూర్, మండల రిపోర్టర్, శుభోదయం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ పాలకవర్గాలు ఆదివారంతో ముగిశాయి. మోత్కూర్ మున్సిపాలిటీ పాలకవర్గం ఆదివారం గడువు ముగియడంతో మోత్కూర్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్గా యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) కే.గంగాధరను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ రోజు మోత్కూర్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా చార్జి తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జనం సాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్ఐ నాగరాజు



మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ): సామాజిక సేవ కార్యక్రమంలో నిరంతరం పాత్రికేయుల పాత్ర గణనీయమైనదని మోత్కూర్ ఎస్ ఐ నాగరాజు అభివర్ణించారు.జనం సాక్షి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు.సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో మోత్కూర్ పరిసర మండలాల పాత్రికేయులు బుంగ నరేందర్, గూండాల విలేకరి బుంగపట్ల యాకయ్య ,బోడ బాబురావు, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్: కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్



మోత్కూర్ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మోత్కూర్కు చెందిన 10వ వార్డు మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి మోత్కూర్ మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాను కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు.

### ఫిబ్రవరి 7న జరిగే

# లక్ష డప్పుల వెయ్యి గొంతులు ప్రదర్శనను విజయవంతం చేద్దాం

**మహేశ్వరంకి నేడు మందకృష్ణ మాదిగ రాక**

**కాడిగల్ల ప్రవీణ్ కుమార్,ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు**

**బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు**

శంకర్ పల్లి, జనవరి 27 (శుభోదయం న్యూస్): శంకర్ పల్లి మండల పరిధిలోని జన్వాడ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో భాగస్వాములై పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలిరావాలని కోరారు. ఈ సమావేశం నూతన కమిటి ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు గా సాయి కుమార్, ఉపాధ్యక్షుడు గా టి.ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గా ఆర్ విజయ్, అధికార ప్రతినిధి తిరుపతి, ప్రచార కార్యదర్శి ఈశ్వర్, ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు లక్ష్మయ్య, నర్సింలు, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# రీయంబర్స్ మెంట్ పై యుద్ధం, గోడప్రతుల ఆవిష్కరణ నీల నాగరాజ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఈ నెల 30 వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం గోడప్రతులను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నీల నాగరాజు మాట్లాడుతూ కాంట్రాక్టర్ బిల్లులు కాదు ముందు కాలేజీ విద్యార్థుల ఫీజులు నిధులు ఇవ్వండి,విద్యార్థుల బలిదానాలతో వచ్చిన తెలంగాణలో విద్యార్థుల చదువులకే భరోసా లేదు,తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ,ఇతర వృత్తి విద్య కోర్సులు చదివే లక్షలాదిమంది పేద బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో నేడు బడుగు విద్యార్థుల చదువులు అటకెకించారని అన్నారు.ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు మేము కాలేజీలు నడపలేము అని సమావేశాలు ఏర్పాటు చేసుకునే పరిస్థితిలో ఉన్నాయని,విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉందని అన్నారు. గత బియర్ఎస్ ప్రభుత్వ బకాయిలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా,బడా కాంట్రాక్టర్ల బిల్లులు వేల కోట్లు విడుదల చేస్తూ బడుగు వర్గాల విద్యార్థుల ఫీజులు నిధులు మాత్రం విడుదల చేయకపోవడం చాలా అన్యాయమని అన్నారు.కాసోజు శ్రీకాంత్ నుండి సిరిపురం యాదయ్య వరకు వందలాదిమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రాణాలు త్యాగాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, వారి త్యాగాలతోనే సీఎం పీఠంపై పది సంవత్సరాలు కేసీఆర్,సంవత్సరం కాలం రేవంత్ రెడ్డి కూర్చున్నారని,కానీ విద్యార్థుల ఉన్నత విద్యను పట్టించుకోకుండా పూర్తి పీజులను మంజూరు చేయకుండా ఫీజుల బకాయిలను విడుదల చేయకుండా వ్యవహరించడంతో రాష్ట్రంలోని లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బహుజన వర్గానికి చెందిన మల్లు బట్టు విక్రమార్క గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పటికీ బహుజన విద్యార్థులకు ఫీజులు రాకపోవడం చాలా బాధాకరమన్నారు గత ప్రభుత్వం బకాయిలు మేమెందుకు విడుదల చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనడంలో ఎలాంటి ఏతుబద్ధత లేదని గత ప్రభుత్వమైన ఈ ప్రభుత్వమైనా ప్రభుత్వం ప్రభుత్వమేనని, ఆయా పార్టీల విరాళాల నుండి గాని,నాయకుల జేబులు నుండి కానీ ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు ఇవ్వడం లేదన్నారు,బడుగు బలహీన వర్గాలు చెల్లించే పన్నులు నుండి వచ్చే ఖజానా నుండే విడుదల చేయాలని అడుగుతున్నాని అన్నారు.మరో వారం పది రోజుల్లో విద్యార్థుల వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కళాశాల యజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని అసలు తమ కళాశాలలో పరీక్షల రాయొద్దని అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టు విక్రమార్కలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బడా కాంట్రాక్టర్ బిల్లులు నిలిపివేసి బడుగు విద్యార్థుల ఫీజుల నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారుఫీజులు విడుదల చేయాలని, అలాగే ప్రైవేటు యూనివర్సిటీలలో బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 30వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద వేలాదిమంది విద్యార్థులతో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను నిర్వహిస్తున్నామని ఈ సమర శంఖారావం కు వేలాది మంది విద్యార్థులు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్,కిషన్,సందీప్ నాయక్,గణేష్,రమేష్,శ్రీనివాస్,పవన్,చక్రధర్ ,మోహన్,శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కప్ మహిళ ఖో ఖో జట్టు విజేత కోచ్ నరేష్ ను ఘనంగా సన్మానించిన..

## లాలాగూడ బ్రాంచ్ సంఘ్ చైర్మన్ ఆదం చంద్రశేఖర్..

**డివిజన్ మరియు లాలాగూడ బ్రాంచ్ సెక్రెటరీ ఎం జి అరుణ్ కుమార్..**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్): జనవరి 19 ఆదివారం న్యూ




ఢిల్లీ లోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన షో డౌన్ క్లాష్ లో నేపాల్ ను ఓడించింది. ఈ సందర్భంగా ప్రపంచ కప్ విజేత ఖో ఖో మహిళా జట్టుకు కోచ్ ను ఇండియన్ రైల్వేస్ లో సేవలందిస్తున్న లాలాగూడ వర్క్ షాప్ లో సీనియర్ టెక్ ఇ నరేష్ ను లాలగూడా బ్రాంచ్ సంఘ్ చైర్మన్ ఆదం చంద్రశేఖర్, డివిజన్ మరియు బ్రాంచ్ సెక్రెటరీ ఎంజి అరుణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కప్ 2025 మహిళల ఖో ఖో జట్టు విజేతగా నిలిచిందన్నారు. ఫైనల్ లో నేపాల్ పై



విజయం సాధించింది. 78 -40 తేడాతో నేపాల్ పై ఘనవిజయం సాధించింది. తొలిసారి జరిగిన ప్రపంచ కప్ లో 23 దేశాలు పాల్గొన్నాయి. వీటిలో భారత్ జగజ్జేతగా నిలిచిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో లాలాగూడ ఎస్ సి ఆర్ ఇ సంఘ్ వర్కింగ్ చైర్మన్ ఎం నరేష్ , కోశాధికారి ఎం దీపు, ఆఫీస్ బేరర్స్, యాక్టివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆర్డీఓకి వినతిపత్రం

## రానున్న బడ్జెట్లో విద్యాశాఖకు 20 శాతం నిధులు కేటాయించాలి :



### పల్లగొర్ల మోదీరాందేవ్

చౌటుప్పల్ విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి వినతిపత్రం బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, ఎడ్ల మహాలింగం అందించారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ?7500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని ఇప్పుడు ఇస్తున్న స్కాలర్షిప్ 5000 నుండి 20 వేలకు పెంచాలి చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి యువతలకు స్కూటీలు ఇవ్వాలి సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు 3500 పెంచాలి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నది ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ 1700 నుండి 10000 పెంచాలి రాష్ట్రంలో ఖాళీ ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి నిరుద్యోగలకు 3000ల నిరుద్యోగభృతి ఇవ్వాలి ప్రభుత్వ మేనిఫెస్టోల ఇచ్చిన అన్ని హామీల అమలు చెయ్యాలి విద్యార్థుల సమస్యలపై ఐఏఎస్ కమిటిని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో గారిని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ లాలగూడ లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం..

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్....**




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):సికింద్రాబాద్ నియోజకవర్గం, అడ్డగుట్ట డివిజన్, నార్త్ లాలగూడ, ఇందిరానగర్ కాలనీ ప్రజలందరి తో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆదం సృజన్ కుమార్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు నుండి 4 పథకాలను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. ఏ పథకం లో కూడా దళారుల



ప్రమేయం ఉండదని దళారులని నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిల్ల రాము, శ్రీనివాస్, జగదీష్, టింకు, అరుణ్, ముజ్జు, దొమ్మాటి కనకేశ్వరరావు, ఊట్ల శ్రీనివాస్, కరణం శ్రీనివాస్, కరణం రామ్మోహన్, బోనగిరి రాములు, మేకల శంకర్, ఎస్ స్వామి, రాయబారపు సుధాకర్, కాంపల్లి సుధాకర్, మేకల లక్ష్మి, దొమ్మాటి నాగమణి, కె. యశోద, జ్యోతి, బస్తీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు



తాడేపల్లి (గుంటూరు) : ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించటంపై వైసీపీ అధినేత వైఎస్.జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. " విఖ్యాత వైద్యులు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిగారికి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించిన సందర్భంగా ఆయనకు నా శుభాకాంక్షలు. గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో ఆయన చేసిన పరిశోధనలు వైద్య రంగంలో గొప్పగా నిలిచిపోతాయి. మంచి హస్తవాసి ఉన్న వైద్యుడు నాగేశ్వరరెడ్డి. రోగులకు ఆత్మీయత పంచడమే కాదు, వారు తిరిగి కోలుకునేందుకు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే గొప్ప మనసు ఆయనది. కొత్త కొత్త వ్యాధులకు చికిత్స అందించడంలో నాగేశ్వర్ రెడ్డి సేవలు విశేషమైనవి. అత్యాధునిక వైద్య పద్ధతులు, చికిత్సా విధానాలను తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా విస్తరించడంలో ఆయనది కీలక పాత్ర. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని దేశం గొప్పగా గౌరవించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణం " వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## ఒకే దేశం, ఒకే పార్టీ రుద్దేందుకు బిజెపి యత్నం



న్యూఢిల్లీ : 140 కోట్ల భారతీయులపై 'ఒకే దేశం, ఒకే పార్టీ'ని రుద్దేందుకు బిజెపి యత్నిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. అధికార పార్టీ నుండి రాజ్యాంగం నిరంతరం దాడికి గురవుతోందని మండిపడ్డారు. ఆదివారం 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఆయన ఓ సందేశాన్ని విడుదల చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని విశ్వసించే 140 కోట్ల విభిన్న ప్రజలపై 'ఒకేదేశం, ఒకే పార్టీ ' విధించే అంతర్లీన ధోరణి కొనసాగుతోందని అన్నారు. పవిత్ర పత్రమైన రాజ్యాంగాన్ని అధికార పార్టీ నియంతృత్వంతో ముక్కలు చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర వైఫల్యాలను ఎత్తిచూపినప్పుడల్లా, ద్వంద్వ ప్రమాణాలను తీసుకురావడం, దారి మళ్లించే వ్యూహాలకు పాల్పడటం లేదా ప్రజావేగులను జాతీయ వ్యతిరేకులుగా ముద్ర వేయడం చేస్తోందని అన్నారు. దశాబ్దాల నుండి జాగ్రత్తగా నిర్మించిన సంస్థలను అణచివేస్తోందని, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థల్లో రాజకీయ జోక్యం ఆనవాయితీగా మారిందని అన్నారు. వారి స్వాతంత్ర్యంపై నియంత్రణ సాధించడం అధికార ధర్మంగా పరిగణించబడుతోందని అన్నారు. సమాఖ్య విధానాన్ని రోజురోజుకి తుంగలో తొక్కి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. పాలక ప్రభుత్వ నిరంకుశ ధోరణి కారణంగా పార్లమెంటు పరితీరు పడిపోయిందని అన్నారు. యూనివర్శిటీలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు నిరంతరం చొరబాటుకు గురవుతున్నాయని, మీడియాలోని మెజారిటీ వర్గాలు అధికార పార్టీకి ప్రచారకులుగా మారారని, అధికార పక్షాలు ప్రతిపక్షాలపై ఉద్దేశపూర్వకంగా వేధింపులకు దిగుతున్నాయని మండిపడ్డారు. దేశంలోని వనరులను అధికారంలో ఉన్నవారి బిలియనీర్ స్నేహితులకు అప్పగించడంతో ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయని అన్నారు. బిజెపి సూడో జాతీయవాదం పాటిస్తోందని దుయ్యబట్టారు. అధికార పార్టీ నకిలీ జాతీయ వాదాన్ని పాటిస్తూ వెనుకబడిన వర్గాలకు చెందిన యువతను జాతీయవాదం, మత ఆధిపత్యం జెండాలను మోసేలా చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఉపాధి కల్పించేందుకు మాత్రం యత్నించదని అన్నారు. కేంద్రానికి జవాబుదారీతనం లేదని మణిపూర్ అంశం తెలియజేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని, ఇదే మన పూర్వీకులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

## పార్టీ నుంచి ఎవరు వెళ్లినా నష్టమేమీ లేదు



కాకినాడ: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాదరణ కలిగిన నాయకుడు అని చెప్పుకొచ్చారు పార్టీ నాయకురాలు వంగా గీతా. ఇదే సమయంలో విజయసాయి రెడ్డి రాజీనామా బాధాకరమని అన్నారు. పార్టీ నుంచి ఎవరూ వెళ్లిపోయినా వారి లోటు తీర్చలేము అంటూ వ్యాఖ్యలు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వంగా గీతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విజయసాయి రెడ్డి రాజీనామా బాధాకరం. పార్టీలో ముఖ్యమైన, కీలకమైన వ్యక్తి విజయసాయి రెడ్డి. పార్టీ నుండి ఎవరూ వెళ్ళినా.. వారి లోటు తీర్చలేము. పార్టీ నుండి ఎవరూ బయటకు వెళ్ళినా వైఎస్సార్‌సీపీ కొనసాగుతుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ చాలా దృఢమైన నాయకుడు. ప్రజాదరణ ఉన్న వ్యక్తి. అధికార మార్పిడి జరిగినప్పుడు ఆయా పార్టీల నుండి వ్యక్తులు బయటకు వెళ్ళడం.. మరి కొందరు చేరడం నిరంతర ప్రక్రియ. ఇది కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ అధినేత నడిచే విధానంపై పార్టీ ఉనికి ఉంటుంది. వైఎస్ జగన్‌పై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది అంటూ కామెంట్స్ చేశారు. ఇదే విషయమై అంతకుముందు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..'విజయసాయి రెడ్డి రాజీనామా గురించి ఆయనే చెప్పారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని మాట్లాడారు. తన లాంటి వారిని వెయ్యి మందిని వైఎస్ జగన్ తయారు చేయగలరని సాయిరెడ్డి చెప్పారు. పార్టీ మారే వారిని వద్దని చెబుతాము.. అలాంటి వారిని ఆపలేం కదా?. నాయకులను ఏ విధంగా తయారు చేయాలో వైఎస్ జగన్‌కు తెలుసు' అంటూ కామెంట్స్ చేశారు.

## తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం



తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 5 కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు77,651 మంది స్వామివారిని దర్శించుకోగా 26,677 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.07 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కె ట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంట ల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది.

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వేకువజామునే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం మల్లన్న దర్శనానికి భారీగా క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆది, సోమవారాలలో ఆర్జిత అభిషేకాలు,కుంకుమార్చన నిలుపుదల చేశారు. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుం. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులన్నీ కిటకిటలాడాయి.

## 'ఓటు'.. ఎందుకీ తడబాటు

### ప్రతీ ఎన్నికలో 80 శాతం చేరని పోలింగ్
### ఓటు నమోదు, పోలింగ్ శాతాల మధ్య భారీ తేడా
### తెలంగాణలో మూడు పర్యాయాలు ఎన్నికలు
### అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకూ భారీ తేడా
### జాతీయ ఓటర్ల దినోత్సవం



ప్రతీ పౌరుడు ఓటు హక్కును ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాలి. మొత్తం ఓటర్లలో కనీసం 90 శాతం మంది ఓటుహక్కును వినియోగించుకోవాలి. 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం ఎప్పుడూ అభివృద్ధి పథంలో పురోగమిస్తుంది.

వరంగల్: భారత రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం 18 ఏళ్లు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించారు. కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద, వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించి.. ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మనదేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. అయితే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ.. అవినీతిని పారదోలే వజ్రాయుధం.. రాజ్యాంగం ప్రసాదించిన హక్కు.. ఇలా ఎన్ని విశ్లేషణలు జోడించినా.. ఓటు వేస్తున్న వారి సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లేందుకు వీలుగా.. వరసలో నిలబడి ఓటు వేయడానికి ఇంకా చాలామంది ఆసక్తి చూపడం లేదు. ఓటు వేసే విషయంలో గ్రామీణ ఓటర్లు మొగ్గ చూపుతున్నా.. పట్టణ, నగర ఓటర్లే తడబడుతున్నారు. ఓటర్ల నమోదు పెరుగుతున్నా.. ఓటింగ్ శాతం మాత్రం పెరగడం లేదు.

### తెలంగాణలో మూడు ఎన్నికలు.. 80 శాతం చేరని వైనం..

1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2019 నాటికి 17వ లోకసభ ఎన్నికల్లో 66.4 శాతం మంది ఓటు వేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు పర్యాయాలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఏటా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ఓటు నమోదు కోసం జిల్లాల అధికార యంత్రాంగం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఎన్నికల సమయంలోనూ ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు చేపడుతోంది. కానీ.. ఈ ఎన్నికల్లో మొత్తం ఓట్లు.. పోలైన ఓట్లు.. ఓటింగ్ శాతాలు పరిశీలిస్తే 80 శాతం చేరుకున్న దాఖలాలు లేవు. కేంద్ర ఎన్నికల సంఘం నివేదికల ప్రకారం.. తెలంగాణ ఏర్పడిన తొలి శాసనసభ (2014) ఎన్నికల్లో 2,81,65,885 మంది ఓటర్లకు 1,94,43,411 మంది (69.0 శాతం) ఓటు వేశారు. 2018లో 79.67 శాతం ఓట్లు పోల్ కాగా, 2023లో 71.37 శాతంగా నమోదైంది.

### అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు భారీ వ్యత్యాసం..

తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భారీ వ్యత్యాసం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసినంతమంది కూడా పార్లమెంట్ ఎన్నికలకు ముందుకు రాలేదు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 2,81,65,885 మంది ఓటర్లకు 1,94,43,411 మంది (69.0శాతం) ఓటు వేయగా.. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 2,81,75,651 ఓట్లకు 1,94,31,99 (68.97 శాతం) ఓట్లు పోలయ్యాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2,56,94,443 ఓట్లకు, 2,04,70,749 (79.67 శాతం) ఓట్లు పోలవగా, ఆ తర్వాత 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 2,80,65,876 ఓట్లకు 1,86,42,895 (66.4 శాతం) ఓట్లు పోలయ్యాయి. అలాగే 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 3,26,02,799 ఓటర్లకు 2,32,67,914 మంది ఓటర్లు (71.37 శాతం) తమ ఓటుహక్కును వినియోగించుకోగా, 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల నాటికి ఓటు న మోదు పెరిగినా 5.11 శాతం తగ్గింది. మొత్తం 3,32,16,348 మంది ఓటర్లకు 2,20,08,373 మంది (66.26 శాతం) ఓట్లేశారు.

### ఓటు హక్కుపై అవగాహన

ఓటు హక్కు వినియోగంపై ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌కు తోడు పౌరసమాజం, యువత మహిళా సంఘాలు, స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థలు చైతన్యం కలిగించాలి. అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ఓటుహక్కు చాలా కీలకం. ఓటు హక్కు వినియోగం మీద అందరినీ మరింత చైతన్య పరచాల?గ్గిన బాధ్యత పౌరసమాజంపై ఉంది. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసేలా చూడాలి.

## యుద్ధ గాయాలకు ఉపశమనం

### ఉక్రేనియన్లకు ఊరటగా స్టాండప్ కామెడీ
### సంస్కృతిలో భాగంగా మారిన వైనం
### ఆర్థిక సాయమూ అందిస్తున్న కమెడియన్లు



2023 అక్టోబరు 14. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని అత్యంత ప్రతిష్టాత్మక రాజప్రాసాదం ఓ అసాధారణ షోకు వేదికైంది. అది స్టాండప్ కామెడీ. ప్రఖ్యాత కమేడియన్ ఆంటోన్ టైమోషేంకో సోలో ప్రదర్శన ఇచ్చారు. ఆ ఘనత సాధించిన తొలి ఉక్రేనియన్‌గా నిలిచారు. దాదాపు మూడేళ్లుగా యుద్ధ విషాదంలో మునిగి తేలుతున్న ఉక్రెయిన్‌కు స్టాండప్ కామెడీ ఇప్పుడు తాత్కాలిక ఉపశమనంగా మారింది. ఒకప్పుడు విలాసవంతమైనవిగా గుర్తింపు పొందిన షోలు ఇప్పుడు ఉక్రెయిన్ సంస్కృతిలో భాగమయ్యాయి. స్టాండప్ కామెడీని సైకోథెరపీ బడ్జెట్ వర్షన్‌గా అభివర్ణిస్తున్నారు టైమోషేంకో . యుద్ధ సమయంలో కామెడీ చేయడం నిజానికి అంత్యక్రియల్లో జోక్ వేయడం వంటిదే. అయినా దేశ ప్రజల ముఖాల్లో మాయమైన నవ్వును తిరిగి తెచ్చేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు స్టాండప్ కమెడియన్లు. షెల్టర్ హోమ్స్‌లో, సాయుధ దళాల కోసం, ఔట్‌డోర్ స్టేజీలపై... ఇలా వీలైన చోటల్లా ప్రదర్శనలు ఇస్తున్నారు. రష్యా క్షిపణులు ఉక్రెయిన్ నగరాల్లోకి దూసుకొస్తున్నా ప్రజలను నవ్వించడానికి ప్రయత్నిస్తున్న స్టాండప్ కామిక్స్‌లో 30 ఏళ్ల టైమోషెంకో ఒకరు. క్లిష్ట సమయాలను అధిగమించడానికి, సమాజ భావనను నిర్మించడానికి, మనోధైర్యాన్ని పెంచడానికి ఈ హాస్యం ఉత్తమమైన మార్గం అంటున్నారాయన.

### గాయాలను గుర్తు చేయకుండా

భయంకర ఘర్షణ వాతావరణంలో హాస్యం నవ్వించ గలుగుతుందా? అంటే అవునంటున్నారు కమెడియన్లు. ప్రమాదాన్ని ఎగతాళి చేయడం వల్ల దాన్ని ఎదుర్కోగల శక్తి వస్తుందంటారు కమెడియన్ హన్నా కొచెహురా. యుద్ధ సమయంలో వేసే జోక్స్ సహజంగానే యుద్ధానికి సంబంధించినవే ఉంటాయి. ఫ్రాంక్ జానర్‌లాగా ఉండే స్టాండప్ కామెడీలో కమెడియన్లు తమ సొంత అనుభవాలు, ఆలోచనల్లోంచే మాట్లాడతారు. యుద్ధ సమయంలో జోక్స్ ఐడియాలు ఎక్కడి నుంచి వస్తాయని అడిగితే, ఆకాశంలో రష్యా క్షిపణులను చూడగానే వాటంతటవే పుట్టకొస్తాయంటూ వ్యంగంగా బదులిస్తారు ఆంటోన్. పట్నంలో ఉన్న కొడుకుతో గ్రామంలో ఉంటున్న అమ్మ ఫోన్‌లో మాట్లాడుతూ, 'బాబూ! ఈ రోజు మన ఇంటిపై నుంచి ఎన్ని రాకెట్లు వెళ్లాయో తెలుసా?'అంటూ బెదిరిపోతుంటుంది. "భయపడకులేమ్మా! అవన్నీ పట్నంలో ఉన్న నా వైపుకే వచ్చాయి"అంటూ భయాన్ని పోగొడుతుంటాడు కొడుకు. ఇలా ఉంటుంది వారి కామెడీ. అయితే యుద్ధంపై జోక్ చేయడం కత్తిమీద సాము. ఆ క్రమంలో గాయాలను మళ్లీ రేపకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలూ తీసుకుంటారు వీళ్లు. విచారంగా, విషాదంగా అనిపించే విషయాలను కామెడీ చేయరు.

### సైన్యానికి సాయంగా..

ఉక్రెయిన్‌లో స్టాండప్ కామెడీకి మరో కోణమూ ఉంది. అది సైన్యానికి సాయం. యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియాల్లోనూ వీళ్లు ప్రదర్శనలిస్తున్నారు. వచ్చిన డబ్బును సాయుధ దళాలకు సాయంగా ఇస్తున్నారు. "యుద్ధ సమయంలో ప్రతిదీ సైన్యానికి ఆచరణాత్మకంగా ఉపయోగపడాలి. దూసుకొస్తున్న క్షిపణుల మధ్య కళ గురించి మాత్రమే మాట్లాడటం మతిలేనితనం. కానీ నాకు తెలిసిన ఏకైక మార్గం కామెడీ. ఆ షోల ద్వారా నిధులు సేకరిస్తున్నా. ఇప్పటిదాకా రకూ రూ.6 కోట్లకు పైగా విరాళాలిచ్చా"అని టైమోషేంకో చెప్పారు.

## రూపాయికి ఆర్‌బీఐ టానిక్

### అంతర్జాతీయంగా ప్రాచుర్యం కల్పించేందుకు కసరత్తు
### విదేశాల్లోని భారతీయ బ్యాంకు శాఖల్లో రూపీ ఖాతాలు తెరిచేందుకు అనుమతి
### ట్రేడర్లు, ఇన్వెస్టర్ల లావాదేవీలను సులభతరం చేయడం లక్ష్యం




అంతర్జాతీయంగా రూపాయి వాడకాన్ని ప్రాచుర్యంలోకి తేవడంపై రిజర్వ్ బ్యాంక్ మరింతగా దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా సీమాంతర లావాదేవీలను రూపాయి మారకంలో నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ ఒక సర్క్యులర్ జారీ చేసింది. భారతీయ అదీకృత డీలర్ (ఏడీ) బ్యాంకుల విదేశీ శాఖల్లో, ప్రవాస భారతీయులు (ఎన్నారై) రూపీ అకౌంట్లను తెరిచేందుకు అవకాశం కల్పించింది. ట్రేడర్లు, ఇన్వెస్టర్లకు సీమాంతర లావాదేవీలను సులభతరం చేయడానికి తాజా నిబంధనలు ఉపయోగపడగలవని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. వాస్తవానికి గత కొన్నాళ్లుగా దీని వెనుక గణనీయంగానే కసరత్తు జరుగుతోంది. అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా సహా ఇతర దేశాలతో వాణిజ్య లావాదేవీలను రూపాయి మారకంలో సెటిల్ చేసుకునేందుకు వీలుగా, భారతీయ ఏడీ బ్యాంకుల్లో, ప్రత్యేక రూపీ అకౌంట్లను తెరిచేందుకు విదేశీ బ్యాంకులకు 2022లో ఆర్‌బీఐ అనుమతినిచ్చింది. ఆ తర్వాత అంతర్జాతీయ ద్రవ్య నిధి, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ బాస్కెట్‌లో చేర్చడం సహా రూపాయిని అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అనుసరించతగిన మార్గదర్శ ప్రణాళికను సూచిస్తూ 2023లో ఆర్‌బీఐ కమిటీ ఒక నివేదికను రూపొందించింది. ద్వైపాక్షిక, బహుళపాక్షిక వాణిజ్య లావాదేవీలను రూపాయి మారకంలోనూ, స్థానిక కరెన్సీల్లోనూ సెటిల్ చేసుకోవచ్చని సిఫార్సు చేసింది. అలాగే, ఎన్నారైలకి రూపాయి మారకం ఖాతాలను తెరిచేందుకు వీలు కల్పించాలని సూచించింది. తాజాగా జారీ చేసిన సర్క్యులర్ వీటన్నింటికి కొనసాగింపుగానే భావించవచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

### బ్యాంకర్లు ఏమంటారంటే..

ఈ నిబంధనల ప్రధాన లక్ష్యం.. అంతర్జాతీయంగా వాణిజ్యంలో రూపాయి వాడకాన్ని ప్రోత్సహించడమే అయినప్పటికీ, రూపాయి నాన్-కన్వర్టబుల్ కరెన్సీ కావడం వల్ల ఎక్కువగా లావాదేవీలు జరగకపోవచ్చని బ్యాంకర్లు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తు తానికి వాణిజ్య లావాదేవీల కోసం.. అది కూడా యూఏఈ, తదితర దేశాల్లో మాత్రమే ఇది అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

### రూపాయి మారకంలో సీమాంతర చెల్లింపులు..

ఉదాహరణకు అమెరికాలో ఉంటున్న ఎన్నారై న్యూయార్క్‌లోని ఏడీ బ్యాంకు శాఖలో రూపీ ఖాతా తెరవొచ్చు. ఎగుమతులకి సంబంధించి వచ్చిన ఆదాయాలను జమ చేసుకునేందుకు, దిగుమతి చేసుకున్న వాటికి చెల్లింపులు జరిపేందుకు ఈ ఖాతాలను ఉపయోగించుకోవచ్చు. అంటే.. భారత్‌కి చేసిన ఎగుమతులకు సంబంధించి వచ్చిన నిధులను ఆ అకౌంట్లో రూపాయి మారకంలో ఉంచుకోవచ్చు. భారత్‌లో ఉన్న వ్యక్తికి రూపాయి మారకంలో వ్యాపారపరమైన చెల్లింపులను జరిపేందుకు ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చు.

# కోల్‌కతా రిపబ్లిక్ డే పరేడ్..
# స్పెషల్ ఎట్రాక్షన్‌గా రోబో డాగ్స్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెడ్ రోడ్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఎం మమతా బెనర్జీ కూడా ఈ వేడుకలకు హాజరయ్యారు. ఆర్మీ, నేవీ, వైమానిక దళం, బెంగాల్ పోలీసులు, కోల్‌కతా పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, విపత్తు నిర్వహణ బృందాలు కవాతు చేశాయి. పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అయితే, ఈ పరేడ్‌లో ఆర్మీకి చెందిన రోబో శునకాలు స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాయి. మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్ గా పేర్కొన్న రోబోటిక్ డాగ్‌కు సంజయ్‌గా నామకరణం చేశారు. ఈ రోబో డాగ్స్ మెట్లతో పాటు కొండలను నిటారుగా ఎక్కడంతో పాటు అడ్డంకులను దాటగలవు. జీవ, రసాయన, అణు పదార్థాలను పసిగట్టే సెన్సార్లు కలిగి ఉన్న ఈ రోబో డాగ్స్.. నిఘాతో పాటు బాంబులను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయడం వంటి సేవల కోసం ఈ రోబో డాగ్స్‌ను ఆర్మీ ఉపయోగిస్తోంది. 15 కిలోల బరువును కూడా ఇవి మోయగలవు, అలాగే 40 డిగ్రీల నుంచి 55 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతల్లో కూడా పని చేస్తాయి. ఆర్మీలోని వివిధ యూనిట్లలో సుమారు వంద వరకు రోబో డాగ్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రతి ఇంటికి నెలకు ఫ్రీగా రూ.25వేలు: కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ను దేశం మొత్తంలో జరుగుతున్న రాజకీయ పోరుగా భావించాలని ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ ఎన్నికల్లో రెండు పరస్పర విరుద్ధ సిద్ధాంతాల మధ్య పోటీ నెలకొందన్నారు. పేదలకు ఉచిత పథకాలను వ్యతిరేకిస్తున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు గత ఐదేళ్లలో వందలమంది కార్పరేట్ వ్యక్తుల రూ.10 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు. తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉచితాలుగా బీజేపీ పేర్కొనడాన్ని కేజ్రీవాల్ ఖండించారు. "ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ వంటి పథకాలను నిలిపేస్తామని బీజేపీ ఇప్పటికే చెప్పింది. ఒకవేళ ఆ పార్టీ ఎన్నికైతే మీరు ఈ ఖర్చులను భరించగలరా?' అని ప్రజలను కేజ్రీవాల్ ప్రశ్నించారు. తమ పార్టీ పథకాల వల్ల ఢిల్లీలో ప్రతి ఇంటికి రూ.25వేల విలువైన లబ్ధి అందుతోందని చెప్పారు. ఇదిలా ఉండగా.. 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు ఆప్, బీజేపీ మధ్యే ఉండబోతోందని ఇప్పటికే స్పష్టమైంది.

## 90వేల మంది ఉద్యోగుల తొలగింపు?..

### ట్రంప్ మరో కఠిన నిర్ణయం!



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వరుస కఠిన నిర్ణయాలతో దూసుకెళ్తున్నారు. ఇప్పటికే అక్రమ వలస దారుల్ని విమానాల ద్వారా దేశాల్ని దాటించేస్తున్నారు. వలసవచ్చిన వారికి అమెరికా గడ్డపై పుడితే వచ్చే జన్మతః పౌరసత్వ హక్కును రద్దు చేశారు. తాజాగా, అమెరికాలో ట్యాక్స్ వసూలు చేసే ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ ఏజెంట్లను విధుల నుంచి తొలగించనున్నట్లు తెలిపారు. అమెరికాలో ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగంలో సుమారు 90 వేల మంది ఏజెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా ఆ విభాగానికి ప్రభుత్వ నిధుల కేటాయింపు తగ్గిస్తూ వస్తుంది.తాజాగా, అధికార పార్టీ నేతలు సైతం ఐఆర్ఎస్ విభాగాన్ని మూసివేయాలని ప్రతిపాదన తెచ్చారు. ఈ తరుంలో ట్యాక్స్ వసూలు చేసే ఏజెంట్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నట్లు ట్రంప్ ప్రకటించారు. జోబైడెన్ ప్రభుత్వం 88,000 మందికి ఉద్యోగాలు ఇవ్వడమో.. లేదా నియమించుకొనేందుకు ప్రయత్నించడమో చేశాము. మేం వారిని తొలగించబోతున్నాం. లేదంటే సరిహద్దుల్లోకి పంపే ప్రక్రియలో ఉన్నట్లు ట్రంప్ చెప్పారు. అమెరికా-మెక్సికో సరిహద్దులో అక్రమ వలసలను అరికట్టేందుకు ఐఆర్ఎస్ ఏజెంట్లు తుపాకీ పట్టుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకు వారు అర్హులు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా,అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో డొనాల్డ్ ట్రంప్ .. మాజీ అధ్యక్షుడు జోబైడెన్ ప్రభుత్వం ఏటా 6.5 ట్రిలియన్ డాలర్లను దుబారా చేస్తోంది. ఈ దుబార తగ్గించి, అవినీతి అరికట్టేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ(డోజ్) అనే సంస్థను ఏర్పాటు చేస్తున్నాం. వీటికి ఎలాన్ మస్క్ , వివేక్ రామస్వామిలకు సంయుక్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చిన మరుక్షణమే డోజ్ ఆధ్వర్యంలో వరుస నిర్ణయాలతో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారారు.

## గగనతలం లో గేమ్ ఛేంజర్ ఇస్రో : షార్ డైరెక్టర్ ఏ.రాజరాజన్




సూళ్లూరుపేట (తిరుపతి) : గగనతలంలో మరోసారి ఇస్రో గేమ్ ఛేంజర్ అయిందని షార్ డైరెక్టర్ ఏ.రాజరాజన్ అన్నారు. ఆదివారం రాజరాజన్ శ్రీహరికోటలోని భాస్కర గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతజాతి మొత్తాన్ని ప్రపంచం తమ వైపు తిప్పుకునేలా చేసిందని తెలిపారు. గత నెల 30వ తేదీన శ్రీహరికోట నుంచి ప్రయోగించిన సిఎస్ఎల్ వి సి- 60 రాకెట్ రెండు ఉపగ్రహాలను రోదశీలోకి ప్రవేశపెట్టిందని, వాటి అనుసంధాన ప్రక్రియ కొంత ఆలస్యమైనప్పటికీ దిగ్విజయంగా ఆ ఘట్టాన్ని మన శాస్త్రవేత్తలు పూర్తి చేశారని తెలిపారు. ఇస్రో నూతన సారథిగా బాధ్యతలు చేపట్టిన నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగిందని హర్షాన్ని వ్యక్తం చేశారు. 3984.86 కోట్ల రూపాయలను శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ కు కేటాయిస్తున్నట్లు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, ఈ ప్రాజెక్టుతో భవిష్యత్తులో అతిపెద్ద ఉపగ్రహాలను మన రాకెట్ల ద్వారా ప్రయోగించడానికి ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఇప్పటికే ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్లు ఉన్నాయన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం మూడవది ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేట శ్రీహరికోటతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి నెల్లూరు, తిరుపతి జిల్లాలకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. భారీ ప్రాజెక్టులు వస్తాయని నమ్ముతున్నామన్నారు. అంతేకాకుండా 29న 100వ రాకెట్ ప్రయోగం జరుగుతుందని ప్రకటించారు. అంతకుముందు శ్రీహరికోట స్పేస్ సెంటర్ స్కూల్ ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్పేస్ సెంటర్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, సిఐఎస్ఎఫ్ బలగాలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు, డాగ్ షోలు, జాతీయగీతం, దేశభక్తి గీతాలు అందరిని ఆకర్షించాయి.

# ఉపాధికి చేయూత కావాలి

- ఇందుకు నైపుణ్య కల్పన, శిక్షణ అవసరం
- ఇన్‌ఫ్రా, ఆతిథ్యం, స్టార్టప్, ఎడ్‌టెక్
- ఈ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం ఇవ్వాలి
- బడ్జెట్ 2025పై పరిశ్రమ వర్గాల డిమాండ్లు









బలమైన ఆర్థిక వృద్ధికి ఉపాధి కల్పన ఎంతో అవసరం. ఇందుకు వీలుగా మౌలిక రంగం, ఆతిథ్యం, స్టార్టప్‌లు, ఎడ్‌టెక్, ఎంఎస్ఎంఈ రంగాలకు కావాల్సిన పెట్టుబడులు సమకూర్చడంతోపాటు, ప్రోత్సాహకాలు కల్పించాలని, నైపుణ్యాభివృద్ధి, శిక్షణపై దృష్టి పెట్టాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఈ మేరకు చర్యలు అవసరమని తెలిపాయి.

### పర్యాటకం-ఆతిథ్యం

ఉపాధి కల్పనలో, ఆర్థిక వ్యవస్థకు చేయూతలో ఆతిథ్య పరిశ్రమ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నట్టు నూర్‌మహల్ గ్రూప్ సీఎండీ మన్‌బీర్ చౌదరి చెప్పారు. 2047 నాటికి జీడీపీలో 3 ట్రిలియన్ డాలర్ల పర్యాటకం లక్ష్యాన్ని చేరుకునేందుకు వీలుగా, ఆతిథ్య పరిశ్రమకు బడ్జెట్ 2025లో ప్రోత్సాహకాలకు చోటు కల్పించాలని కోరారు. ఈ రంగానికి పరిశ్రమ హోదా డిమాండ్ ఎప్పటి నుంచో అపరిష్కృతంగా ఉన్నట్టు తెలిపారు. ఈ హోదా కల్పిస్తే ఆతిథ్య పరిశ్రమకు రుణ సదుపాయాలు మెరుగుపడతాయన్నారు.

### ఎడ్‌టెక్

డేటా సైన్స్, పునరుత్పాదక ఇంధనం, కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సిల్వర్‌లైన్ ప్రెస్టీజ్ స్కూల్ వైస్ చైర్మన్, విద్యా రంగ విధానాల నిపుణుడు నమన్ జైన్ సూచించారు. నైపుణ్య అభివృద్ధి, శిక్షణపై మరిన్ని పెట్టుబడులు స్థిరమైన వృద్ధికి కీలకమన్నారు. సరిపడా నైపుణ్యాలు లేకపోవడం వల్లే ప్రస్తుతం నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. భారత్ 7-8 శాతం వృద్ధి రేటును సాధించేందుకు ఉపాధి కల్పనను పెంచాలని ఇటీవలే మెకిన్సే అధ్యయనం సూచించడాన్ని వెర్టెక్స్ గ్లోబల్ సర్వీసెస్ సీఈవో గగన్ అరోరా గుర్తు చేశారు. 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

### స్టార్టప్‌లు

స్టార్టప్‌లు, వెంచర్ స్టూడియోల అవసరాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని టీ9ఎల్ క్యాబ్ వ్యవస్థాపకుడు గౌరవ్ గగ్గర్ కోరారు. స్టార్టప్‌లకు ఏంజెల్ ట్యాక్స్ తొలగించడాన్ని గొప్ప చర్యగా అభవర్ణించారు. దీనివల్ల పెట్టుబడులు రాక పెరుగుతుందన్నారు. పరిశ్రమకు నిధుల సమస్య ప్రధానంగా ఉందని, బడ్జెట్‌లో ఈ దిశగా మరిన్ని చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. దేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్ (వ్యవస్థ)కు వెంచర్ స్టూడియోలు ఊతంగా నిలుస్తున్నట్టు చెప్పారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సరళతరం చేయడంతోపాటు, మరింత మెరుగ్గా రుణాలు అందేలా చూడాలని కోరారు. పరిశోధన, అభివృద్ధిపై పెట్టుబడులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. స్టార్టప్‌లకు నిధులు సమకూర్చే వెంచర్ క్యాపిటలిస్టులకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించాలని గౌరవ్ గగ్గర్ డిమాండ్ చేశారు. దీనివల్ల దేశ స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఎంతో ఊతమిచ్చినట్టు అవుతుందన్నారు.

# హస్తినలో ఆప్, బీజేపీ హొరాహొరీ

- పరివర్తన్ నినాదంతో కమలం
- పాతికేళ్లుగా అధికారానికి దూరం
- ప్రజలకు 'అవినీతిరహిత' హామీలు
- అభివృద్ధి, పథకాలపైనే ఆప్ ఆశలు
- భయపెడుతున్న అవినీతి,ప్రజా వ్యతిరేకత




న్యూఢిల్లీ: దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల సమరం రసకందాయంలో పడింది. కమలం పార్టీ అక్కడ 26 ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో ఏడు సీట్లనూ గెలుస్తూ వస్తున్నా అసెంబ్లీ బరిలో మాత్రం పట్టు చిక్కడమే లేదు. ఈసారి ఎలాగైనా హస్తిన గడ్డపై కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోంది. ఇందుకు పరివర్తన్ (మార్పు) నినాదాన్ని నమ్ముకుంటోంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీపై అవినీతి ఆరోపణలు ఎక్కుపెడుతూ ఓటర్లకు చేరువ కావడానికి ప్రయత్నిస్తోంది. అవినీతిరహిత పాలన కోసం తమనే గెలిపించాలని బీజేపీ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆప్ అంటే ఆపద అంటూ ప్రధాని నరేంద్ర మోదీ కూడా అధికార పార్టీపై ఇప్పటికే యుద్ధ భేరీ మోగించారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 53.6 శాతం ఓట్లతో 62 సీట్లు కొల్లగొట్టగా బీజేపీ 39 శాతం ఓట్లతో 8 సీట్లకు పరిమితమైంది. ఇక కాంగ్రెస్ సోదిలో కూడా లేకుండాపోయింది. కేవలం 4.3 శాతం ఓట్లకు పరిమితమైంది. సీట్ల ఖాతాయే తెరవలేక కుదేలైంది.

### ద్విముఖమే

ఢిల్లీ ఎన్నికల్లో ఆప్, బీజేపీ మధ్యే ద్విముఖ పోరు సాగుతోంది. రెండు పార్టీలు నువ్వానేనా అన్నట్టు తలపడుతున్నాయి. వాటితో పాటు కాంగ్రెస్ కూడా మొత్తం 70 సీట్లలోనూ బరిలో ఉన్నా దాని పోటీ నామమాత్రమే. ఆ పార్టీ 2013లో ఢిల్లీలో అధికారం కోల్పోయింది. ఈసారి బీజేపీ, ఆప్‌లతోపాటు పోటీపడి మరీ హామీలిచ్చినా కాంగ్రెస్‌కు అవి కలిసొచ్చేది అనుమానమే. న్యూఢిల్లీ నియోజకవర్గంలో మాజీ సీఎం కేజ్రీవాల్‌పై ఇద్దరు మాజీ సీఎంల కుమారులు బరిలో ఉండటం విశేషం. బీజేపీ నుంచి మాజీ సీఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ నుంచి మాజీ సీఎం షీలా దీక్షిత్ కొడుకు సందీప్ దీక్షిత్ బరిలోకి దిగారు. ఈసారి తమకు విజయావకాశాలు అధికంగా ఉన్నాయని బీజేపీ నేతలంటున్నారు. కేజ్రీవాల్‌పై అవినీతి ఆరోపణలు, జనం సొమ్ముతో అద్దాల మేడ కట్టుకోవడం, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణంలో ఆప్ నేతల భాగస్వామ్యం, ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తమకు లాభిస్తాయని అంటున్నారు. ఆప్ నేతలు సైతం ఈ ఎన్నికల్లో తమకు విజయం సులభం కాదని అంగీకరిస్తున్నారు. అయితే కేజ్రీవా ల్‌కు జనాదరణ, విశ్వసనీ యత, సంక్షేమ పథకాల సక్రమ అమలు, కొత్త హామీలు గట్టెక్కిస్తాయని ఆశిస్తున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే.

# ట్రంప్ 'వాణిజ్య యుద్ధభేరి'




అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసింది మొదలుకొని నాలుగు రోజులుగా డోనాల్డ్ ట్రంప్ వరసపెట్టి జారీచేస్తున్న ఉత్తర్వులు జనాన్ని హడలెత్తిస్తున్నాయి. తాజాగా దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికనుద్దేశించి గురువారం ఆయన చేసిన ప్రసంగం కూడా ఆ కోవలోనిదే. అది ఒకరకంగా 'వాణిజ్య యుద్ధభేరి'. తమ దేశంలో పెట్టుబడులు పెడితే ప్రపంచ దేశాలన్నిటికన్నా తక్కువ పన్నులు విధిస్తామనీ, కాదంటే ట్యారిఫ్‌ల మోత మోగిస్తామనీ ఆయన హెచ్చరించారు. భారత్, చైనాలపై ఆయనకు మొదటినుంచీ ఆగ్రహం ఉంది. ఈ రెండు దేశాలూ వర్ధమాన దేశాల ముసుగులో అనేక వెసులుబాట్లు పొందుతూ అమెరికాకు నష్టం కలిగిస్తున్నాయని గతంలో ఆయన విరుచుకుపడ్డారు. అనంతర కాలంలో దక్షిణాఫ్రికా, ఇండొనేసియాలను కూడా ఈ జాబితాలో చేర్చారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) వల్ల అమెరికా బాగా నష్టపోతున్నదని చీటికీ మాటికీ ఆరోపించేవారు. నిజానికి డబ్ల్యూటీవో అమెరికా మానసపుత్రిక. వాణిజ్య ప్రపంచంలో హద్దులుండరాదని, కనీసం వాటిని తగ్గించాలని, హేతుబద్ధమైన ట్యారిఫ్‌లు అమలయ్యేలా చూడా లని ఆ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. వర్ధమాన దేశాలకు సాధారణ ప్రాధాన్యతల వ్యవస్థ (జీఎస్‌పీ) కింద దిగుమతి చేసుకునే కొన్ని సరుకులపై సుంకాలు తగ్గుతాయి. ఇతర దేశాల ఉత్పత్తులను సైతం సమానంగా చూసే దేశాన్ని అత్యంత అనుకూల దేశం (ఎంఎఫ్ఎన్)గా పరిగణించే సూత్రం డబ్ల్యూటీవో పాటిస్తోంది. ఇవన్నీ ట్రంప్‌కు కంటగింపుగా ఉన్నాయి. సంస్థ నిబంధనల్లో ఉన్న లొసుగులు అమెరికాను దెబ్బతీస్తూ వేరే దేశాలకు తోడ్పడుతున్నాయని ఆరోపించటం అందుకే! ఇంతకూ ట్రంప్ నిజంగానే అన్నంత పనీ చేస్తారా? అలాచేస్తే అమెరికా వాణిజ్యం ఏమవు తుంది? ట్రంప్ హెచ్చరించి 24 గంటలు కాకుండానే పొరుగునున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గట్టి జవాబే ఇచ్చారు. కెనడా, మెక్సికోల ఉత్పత్తులపై 25 శాతం ట్యారిఫ్ విధించే ఆలోచన చేస్తున్నా మని, బహుశా ఫిబ్రవరి 1 నుంచి అది అమలుకావచ్చని ప్రకటించటాన్ని ప్రస్తావిస్తూ అదే జరిగితే తమ నుంచి కూడా ప్రతీకారం ఉంటుందని, అమెరికా వినియోగదారులు భారీయెత్తున నష్ట పోవాల్సి వస్తుందని ట్రూడో హెచ్చరించారు. కెనడా నుంచి అమెరికా 34 అత్యవసర ఖనిజాలు, లోహాలు దిగుమతి చేసుకుంటున్నది. అలాగే అమెరికా నుంచి భారీ యంత్రాలూ, సహజవాయువు, విద్యుత్, ముడి చమురు, పండ్లు, కూరగాయలు, మాంస ఉత్పత్తులు కొనుగోలు చేస్తోంది. నిత్యం 270 కోట్ల డాలర్ల విలువైన సరుకులు, సేవలు అటునుంచి ఇటూ, ఇటునుంచి అటూ వెళ్తుంటాయి. భిన్న వాతావరణ పరిస్థితులున్నప్పుడు కావలసిన సమస్తాన్నీ ఏ దేశమూ సొంతంగా ఉత్పత్తి చేసు కోవటం సాధ్యం కాదు. ఈ సంగతి ట్రంప్‌కు తెలియదనుకోలేం. క్రితంసారి అధ్యక్షుడిగా ఉన్న ప్పుడు అమెరికా ఉత్పత్తి చేస్తున్న ఖరీదైన హార్లీ-డేవిడ్‌సన్ బైక్‌లపై సుంకాలు తగ్గించాలని మన దేశంపై ఒత్తిళ్లు తెచ్చారు. తీరా తగ్గించాక చాలదని పేచీ పెట్టారు. ప్రతీకారంగా మన ఉక్కుపై 25 శాతం, అల్యూమినియం ఉత్పత్తులపై 10 శాతం అదనపు టారిఫ్‌లు విధించారు. దీనికి ప్రతిగా మన దేశం కూడా అమెరికా నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై సుంకాలు పెంచింది. ట్రంప్ అక్కడితో ఆగలేదు. జీఎస్‌పీ నిబంధనలు భారత్‌కు వర్తింపజేయొద్దని డబ్ల్యూటీవోకు లేఖ రాశారు. మనం భాగస్వామిగా ఉన్న బ్రిక్స్ దేశాలపై మరింతగా ట్యారిఫ్ వడ్డింపులు ఉంటాయని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. బ్రిక్స్‌లో ఉన్న రష్యా, చైనాలు దానివల్ల దండిగా లాభపడతాయని, శక్తి మంతంగా రూపుదిద్దుకుంటాయని ఆయన ఆందోళన. ఉన్నంతలో మనను ఆ సంస్థకు దూరం చేయాలన్నది ట్రంప్ లక్ష్యంగా కనబడుతోంది. అయితే తెగేదాకా లాగే ధైర్యం ట్రంప్‌కు ఉందా అన్నది సందేహమే. ఎందుకంటే 2019లో చైనా ఎగుమతులపై 30 వేల కోట్ల డాలర్ల సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించిన వెంటనే అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల్ని కొనడం ఆపేయాలని తమ పబ్లిక్‌రంగ సంస్థలకు చైనా సూచించింది. ఆ వెంటనే అమెరికా స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా పతనమయ్యాయి. మళ్లీ ట్రంప్ రంగంలోకి దిగి చైనాపై సుంకాల పెంపు ఇప్పట్లో ఉండబోదని ప్రకటించాకగానీ పరిస్థితి కుదుటపడలేదు. తన ప్రకటనల పర్యవసానం ఎలావుంటుందో ట్రంప్ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. 1930లో అమెరికా తీసుకొచ్చిన టారిఫ్ చట్టానికి ప్రతీకారంగా ఎవరికి వారు వాణిజ్య ఆంక్షలు అమలు చేయటం పెను సంక్షోభానికి దారితీసిన సంగతి ట్రంప్ గుర్తుంచుకోవాలి. ఈ పరస్పరహననం వల్ల ఎన్నో దేశాల జీడీపీలు భారీయెత్తున పడిపోవటం పర్యవసానంగానే అప్పట్లో అన్ని చోట్లా అశాంతి, అపనమ్మకం ప్రబలాయి. దీన్ని హిట్లర్ వంటి నియంతలు చక్కగా వినియోగించు కున్నారు. జాతి విద్వేషాలు, జాతీయ దురభిమానాలను రెచ్చగొట్టారు. సహజ వనరుల వినియోగం పెరగటం, సాంకేతికతల అభివృద్ధి జరగటం తదితర కారణాల వల్ల కొంత హెచ్చుతగ్గులతో చాలా దేశాలు అభివృద్ధి చెందాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీవో వంటి సంస్థల వెనకుండి ప్రపంచ వాణి జ్యాన్ని శాసించినవాలాభపడ్డవారేరే, ఇప్పుడు 'అమెరికా ఫస్ట్' అంటూ స్వరం మారిస్తే ఇతర దేశాలు సాగిలపడాలా? 'అమెరికా మితిమీరినా డబ్ల్యూటీవో ద్వారా వివాద పరిష్కారానికి గల అవకాశాలను వినియోగించుకోండి. తీవ్ర చర్యలొద్దు' అని ఇతరేతర దేశాలకు డబ్ల్యూటీవో సంస్థ డైరెక్టర్ జనరల్ గోజీ ఒకాంజో ఇవేలా హితవు చెబుతున్నారు. మంచిదే! మరి ట్రంప్‌కు చెప్ప గలవారెవరు? ఆయనను నియంత్రించగలిగేదెవరు?